తెలుగుకలం

TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక

అనంతపురం | కర్నూలు | కడప | చిత్తూరు | ప్రకాశం | గుంటూరు | విజయవాడ | హైదరాబాద్

సంపుటి : 01 సంచిక : 88 ఎడిటర్. అచుకట్ల ఖాదర్ బాషా పేజిలు : 08 శనివారం 31 - 10 - 2026వెల రూ. 2 రూ/

రూ.1.50 లక్షల కోట్ల
ప్రభుత్వ భూములను కాపాడాం

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మియాపూర్‌లో 550 ఎకరాలపై సుప్రీంకోర్టు తీర్పు
- భూముల విలువ రూ.50 వేల కోట్లు అని సీఎం వెల్లడి
- రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూములు కాపాడినట్లు ప్రకటన
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుపై భూ ఆక్రమణ ఆరోపణలు
- భూముల విక్రయ నిధులతో అభివృద్ధి పనుల ప్రతిపాదన



హైదరాబాద్ :

మియాపూర్‌లో 550 ఎకరాల భూమిపై సుప్రీంకోర్టు తీర్పు తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా రావడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూముల పరిరక్షణ, గతంలో జరిగిన భూ లావాదేవీలపై మాట్లాడారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడినట్లు తెలిపారు. మియాపూర్ భూముల విలువ సుమారు రూ.50 వేల కోట్లు ఉంటుందని పేర్కొన్నారు.మియాపూర్ భూముల వ్యవహారంలో మాజీ సీఎం కేసీఆర్, ఆయన బంధువు దామోదర్‌రావు, గోల్డ్‌స్టోన్ ప్రసాద్‌పై రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారు. ఈ భూ లావాదేవీల్లో లగ్జరీ కార్లు లంచంగా ఇచ్చారని, నగదు రూపంలో ముడుపులు అందాయని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా, ఎంపీగా, టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచే ఈ వ్యవహారంపై పోరాడుతున్నట్లు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో మియాపూర్ భూముల పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ఐఎంజీ భూములు, కంచ గచ్చిబౌలి, మామిడిపల్లి, గుర్రంగూడ అటవీ భూములు, మంచిరేవులలోని 143 ఎకరాలు సహా పలు ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను కాపాడినట్లు సీఎం వివరించారు. ఈ - మిగతా 2 లో

హైదరాబాద్ టీఆర్ఎస్
ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆకాశ్



- ఖరారు చేసిన తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో తెలంగాణ రక్షణ సేన
- హైదరాబాద్ అభ్యర్థిగా సీనియర్ జర్నలిస్ట్ ఆకాశ్ కొల్లూరు ఖరారు
- వరంగల్, హైదరాబాద్ రెండు స్థానాల్లోనూ బీసీలకే అవకాశం
- ఎన్నికల పరిశీలకుడిగా డాక్టర్ చిట్నేని రఘు నియామకం



మూసీ ప్రక్షాళనకు మేము వ్యతిరేకం కాదు

- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు
- గాంధీ సరోవరం పేరిట పేదల ఇళ్లు కూల్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్న రాంచందర్
- కాంగ్రెస్ పార్టీ తమపై తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ
- విపక్షాల 'మాక్ పార్లమెంట్' ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శ

హైదరాబాద్ :

మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును బీజేపీ అడ్డుకుంటోందని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని - మిగతా 2 లో

ఉత్తరాఖండ్‌లో కుప్పకూలిన హెలికాప్టర్

- ఆరుగురి మృతి
- ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ సమీపంలో కుప్పకూలిన హెలికాప్టర్
- బద్రీనాథ్ నుంచి బయల్దేరిన కాసేపటికే గాల్లో సంబంధాలు కోల్పోయిన విమానం
- మృతుల్లో పైలట్‌తో పాటు కర్ణాటకకు చెందిన ఐదుగురు యాత్రికులు
- ప్రమాదం నేపథ్యంలో ట్రాన్స్ భారత్ ఏవియేషన్ సేవలు తాత్కాలికంగా నిలిపివేత
- వరుస ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేసిన మాజీ సీఎం హరీశ్ రావత్



ఢిల్లీ :

ఉత్తరాఖండ్‌లో శుక్రవారం ఘోర హెలికాప్టర్ ప్రమాదం చోటుచేసుకోవడం తెలిసిందే. ఈ దుర్ఘటన విషాదాంతంగా ముగిసింది. బద్రీనాథ్ నుంచి సహస్రధార వెళుతున్న ఓ ప్రైవేట్ హెలికాప్టర్ జోషిమఠ్ సమీపంలోని చాయ్ గ్రామ సమీపంలో - మిగతా 2 లో

నవంబర్ 30న ఏపీ, తెలంగాణ
ఓటర్ల తుది జాబితా



- మళ్లీ మారిన షెడ్యూల్
- ఏపీ, తెలంగాణలో మళ్లీ మారిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ షెడ్యూల్
- రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 30న ఓటర్ల తుది జాబితా వెల్లడి
- సీఈవోల విజ్ఞప్తి మేరకు షెడ్యూల్‌ను మార్చిన కేంద్ర ఎన్నికల సంఘం
- తెలంగాణలో నవంబర్ 26, ఏపీలో నవంబర్ 20 వరకు పొడిగించిన అభ్యంతరాల గడువు
- తెలంగాణలో 2.59 కోట్లు, ఏపీలో 42.55 లక్షల ఓటర్ల పేర్లకు తుది జాబితాలో చోటు

ఢిల్లీ :

రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) మరోసారి మార్పు చేసింది. రెండు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల (సీఈవోలు) విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. తాజా - మిగతా 2 లో



పేదరికంపై భారత్ గెలుపు
ప్రపంచ బ్యాంకు ప్రశంసలు

- 12 ఏళ్లలో 496 మిలియన్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని వెల్లడి
- తీవ్ర పేదరికం 27.1% నుంచి 2.6 శాతానికి పడిపోయిందన్న ప్రపంచ బ్యాంకు
- గ్రామీణ మహిళల ఉపాధి పెరగడం ప్రధాన కారణమని విశ్లేషణ
- ఆదాయ అసమానతలు, గ్రామీణ పేదరికం ఇప్పటికీ సవాల్‌గా ఉన్నాయని స్పష్టీకరణ
- వ్యవసాయేతర రంగాల్లో నాణ్యమైన ఉద్యోగాలే భవిష్యత్ మార్గమని సూచన

ఢిల్లీ :

పేదరిక నిర్మూలనలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా పురోగమిస్తున్న దేశాల్లో ఒకటిగా భారత్ నిలిచిందని ప్రపంచ బ్యాంకు వెల్లడించింది. 2011 నుంచి 2023 మధ్య 12 ఏళ్ల కాలంలో దేశంలో - మిగతా 2 లో

ఏపీలో పింఛన్ల పంపిణీకి
ఎన్నికల సంఘం అనుమతి



- కానీ షరతులు వర్తిస్తాయి
- స్థానిక ఎన్నికల వేళ పింఛన్ల పంపిణీకి రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతి
- ప్రస్తుతం ఉన్న లబ్ధిదారులకు మాత్రమే పింఛన్లు ఇవ్వాలని స్పష్టీకరణ
- కొత్త పేర్లను చేర్చడం, పింఛను మొత్తాన్ని మార్చడంపై నిషేధం

అమరావతి :

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీకి రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. అయితే, ఈ ప్రక్రియకు సంబంధించి కొన్ని కఠినమైన షరతులను విధించింది. ప్రస్తుతం పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులకు మాత్రమే - మిగతా 2 లో

హైదరాబాద్‌కు జనవరి నుంచి
8 నెలల పాటు భారీ నీటి కష్టాలు

- జలమండలి ఎండీ వార్నింగ్
- భాగ్యనగరానికి తాగునీటి గండం
- మంజీరా, సింగూరు ప్రాజెక్టుల నుంచి 100 MGD నీటి కొరత అంచనా
- హైదరాబాద్‌లో 7 నియోజకవర్గాలపై నీటి సంక్షోభ ప్రభావం



ఏపీలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు
ముగిసిన ప్రచారం

- నవంబర్ 1న పోలింగ్, 3వ తేదీన ఓట్ల లెక్కింపు
- రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచారం ముగిసింది
- నవంబర్ 1న మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో పోలింగ్ జరగనుంది
- పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ముగిసిన ప్రచారం
- పోలింగ్‌కు ముందే 17 పురపాలక చైర్మన్ పదవులు కూటమి కైవసం
- పోలింగ్ కోసం 36 వేల మందికి పైగా పోలీసులతో భారీ బందోబస్తు
- సమస్యాత్మక కేంద్రాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా



అమరావతి :

ఆంధ్రప్రదేశ్‌లో కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు జరుగుతున్న ఎన్నికల ప్రచారానికి శుక్రవారం సాయంత్రంతో తెరపడింది. గత కొన్ని రోజులుగా హోరాహోరీగా సాగిన మైకులు, ర్యాలీలు, బహిరంగ సభల సందడి సాయంత్రం 5 గంటలతో ముగిసింది. నవంబర్ 1వ తేదీన పోలింగ్ జరగనుండగా, నిబంధనల ప్రకారం 48 గంటల ముందే ప్రచారాన్ని నిలిపివేశారు.ఈ ఎన్నికల పోలింగ్‌కు ముందే అధికార టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి భారీ విజయాన్ని నమోదు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 17 మున్సిపల్ చైర్మన్ పదవులను కూటమి ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది. వీటిలో టీడీపీ 15 స్థానాలు గెలుచుకోగా, జనసేన, బీజేపీ చెరొక స్థానంలో గెలుపొందాయి. ముఖ్యంగా వైఎస్సార్ కడప జిల్లాలో 6 పట్టణ స్థానిక సంస్థలు అధికార కూటమి ఖాతాలో చేరడం గమనార్హం.ఛైర్మన్ పదవులే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా 21 శాతానికి పైగా వార్డులు, 12 శాతానికి పైగా డివిజన్లు ఏకగ్రీవమయ్యాయి. 13 - మిగతా 2 లో

అర్నబ్ తుపానుతో
ఏపీ అతలాకుతలం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- చివరి బాధితుడికి సాయం అందేవరకు విశ్రమించేది లేదు
- యుద్ధప్రాతిపదికన విద్యుత్, రహదారులు, సమాచార వ్యవస్థల పునరుద్ధరణ పనులు
- దాదాపు 3.5 లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 23 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు నష్టం
- భారీ వర్షాలతో రాష్ట్రంలోని జలాశయాలు, భూగర్భ జలమట్టాలకు గణనీయమైన ప్రయోజనం

అమరావతి :

అర్నబ్ తుపాను సృష్టించిన విలయం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. "తుపాను ప్రభావిత ప్రాంతాల్లో చివరి వ్యక్తికి సహాయం అందేంత వరకు, ప్రతి సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు నేను విశ్రమించను" అని ఆయన స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులను నెలకొల్పేందుకు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఇదే సంకల్పంతో పనిచేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. గత నాలుగు రోజులుగా టెలీకాన్ఫరెన్స్‌లు, వీడియో - మిగతా 2 లో

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక
శనివారం 31 - 10 - 2026

సంపాదకీయం

బ్రెజిల్ భరోసా..!

బ్రెజిల్ అధ్యక్ష ఎన్నికల్లో వామపక్ష లూలా మరోమారు ఎన్నిక కావడం, డోనాల్డ్ ట్రంప్ అనుకూల ఫ్లేవియో బొల్సనారో ఓడిపోవడం లాటిన్ అమెరికాలో మితవాదం దూకుడుకు ఓ అడ్డుకట్ట. సుమారు మూడున్నరశాతం ఓట్లతేడాతో ప్రత్యర్థిమీద విజయం సాధించి, 80 ఏళ్ళ వయసులో నాలుగోసారి లూలా దేశాధ్యక్షుడైనారు. మొదటి విడత పోలింగ్‌లో రెండుశాతం ఆధిక్యంలో ఉంటూ, పలుసర్వేలు విజేతగా భావించిన జూనియర్ బొల్సనారో పోలింగ్‌శాతం బాగా హెచ్చిన రెండోరౌండ్‌లో గణనీయంగా ఓట్లు తగ్గి ఓటమిపాలైనారు. ప్రమాదం ముంచుకొస్తున్నదని బ్రెజిల్‌వాసులు గ్రహించినందునే ఆఖరుక్షణంలో ఈ మార్పు సాధ్యమైందని వామపక్ష విశ్లేషకులు అంటున్నారు. బొల్సనారో మాత్రం ఈ ఫలితాలను అనూహ్యం, అక్రమం అంటూ ఎన్నిక రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఫ్లావియో తండ్రి జైర్ బొల్సనారో కూడా నాలుగేళ్ళక్రితం లూలా విజయాన్ని ఇలాగే గుర్తించ నిరాకరించి, ఆ తరువాత ట్రంప్ తరహాలో తిరుగుబాటును ప్రోత్సహించి ప్రస్తుతం జైలుశిక్ష అనుభవిస్తున్నారు. లూలా తిరిగి ఎన్నిక కావడం కంటే లాటిన్ అమెరికాలో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశమైన బ్రెజిల్‌లో ట్రంప్ ఓడిపోవడం ప్రపంచవ్యాప్త వామపక్ష సానుభూతిపరులకు అధిక సంతృప్తినిస్తోంది.లాటిన్ అమెరికా దేశాల్లో మితవాదశక్తులు పుంజుకుంటున్న కాలంలో, లూలా విజయం ఒక ముఖ్య పరిణామం. 2003--2010 మధ్యకాలంలో వరుసగా రెండుసార్లు అధ్యక్షుడై, 2022లో మళ్ళీ అధికారంలోకి వచ్చింది కూడా ఇప్పటికంటే తక్కువ తేడాతోనే. అయితే, బొల్సనారో వంటి గట్టిమితవాద నాయకుడిని అక్కడి ప్రజలు ఒక విడతకంటే ఎక్కువ భరించలేకపోవడం విశేషం. బ్రెజిల్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగిన తరువాత, ఒక పదవీకాలంలోనే అధ్యక్షుడు ఓటమిపాలవడం మూడుదశాబ్దాల్లో అదే మొదటిసారి. విద్వేషపూరిత వ్యాఖ్యలు, కొవిడ్ వైఫల్యాలు, అమెజాన్ విధ్వంసం ఇత్యాదివి ఆ ఎన్నికల్లో పనిచేశాయి. అమెజాన్ అడవులను ఆయన అమ్మకానికి పెట్టేయడంతో యావత్ ప్రపంచానికి నిజస్వరూపం తెలిసివచ్చింది. అడవుల పరిరక్షణలో స్థానిక సమాజాలకు అధిక భాగస్వామ్యాన్నిచ్చే చట్టాలను మార్చేసి, ధనికులు, పారిశ్రామికవేత్తలు అడవులను కొల్లగొట్టేందుకు వీలుకల్పించడమే కాక, అమెజాన్ ప్రపంచ సొత్తు కాదనీ, బ్రెజిల్ ఆస్తి కనుక ఇష్టం వచ్చినట్టు చేసుకుంటానని ప్రకటించాడాయన. తమ అధ్యక్షుడు మాటకారే కానీ, చేతలమనిషి కాదని అర్థమైన జనం తమను గతంలో రెండుపర్యాయాలు ఏలిన వర్కర్స్ పార్టీ పాలనే బాగుందని భావించి లూలాకు మళ్ళీ పట్టంకట్టారు. మితవాదం, మార్కెట్ అనుకూల విధానాలను కాదని, లూలా అనుసరిస్తున్న సంక్షేమం, సంఘటిత సుస్థిర అభివృద్ధిని ప్రజలు తిరిగికోరుకున్నారు.ధరలపెరుగుదల, అవినీతి ఆరోపణలు, ప్రభుత్వవ్యతిరేకతపై అసంతృప్తి వంటి అంశాలు ఈ ఎన్నికల్లో లూలాకు వ్యతిరేకంగా బలంగా పనిచేసినప్పటికీ, జైర్ ఏలుబడిని రుచిచూసిన జనం అతని కుమారుడికి పట్టంకట్టేందుకు సాహసించలేదు. తెలియని నాయకుడిని గద్దెనెక్కించేకంటే, హక్కులు, సంక్షేమం, సామాజికభద్రత కొనసాగుతాయనే నమ్మకం కల్పించిన లూలా మీద ఓటర్లు అధిక విశ్వాసం ఉంచినట్టుంది. ఎన్నికల ప్రచారంలో ఆయన తాను చేసింది చెప్పుకున్నారు, బొల్సనారో కుటుంబం మళ్ళీ అధికారంలోకి వస్తే అంధకారమేనని, సంక్షేమం సన్నగిల్లి, ధనికుల రాజ్యం వస్తుందని, అమెరికా పంచన పడివుండాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని హెచ్చరించారు. అధ్యక్షుడు కాగలిగారు కానీ లూలా ప్రత్యర్థి బలహీనంగా ఏమీ లేడు. లిబరల్ పార్టీ, దాని మిత్రపక్షాలు పార్లమెంట్‌లో అతిబలంగా ఉంటూ ఆయన నిర్ణయాలకు అడ్డుపడబోతున్నాయి. ఎన్నికల ప్రచారంలో లూలా ప్రజలకు విరివిగా హామీలు ఇచ్చారు, సంక్షేమంమీద మరింత ఖర్చుచేస్తానని ప్రమాణం చేశారు. అవన్నీ అమలైతే దేశం మరింత అప్పులపాలవుతుందని విమర్శించిన విపక్షం ఇకమీదట ఆయన ప్రతీ నిర్ణయాన్ని చట్టసభల్లో తిప్పికొడుతుంది. న్యాయమూర్తుల నియామకాలు సహా చాలా కీలకమైన అంశాల్లో లూలా ఎదురుదెబ్బలు తినవచ్చునని, అవిశ్వాసం కూడా ఎదుర్కోవలసిరావచ్చునని అంటున్నారు. లాటిన్ అమెరికాలో భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి బ్రెజిల్. 'బ్రిక్స్' లోనూ అది కీలకపాత్ర పోషిస్తోంది. ఇంధనం, ఖనిజాలు ఇత్యాది పలురంగాల్లో ఇరుదేశాలూ మరింత సాన్నిహిత్యం పెంచుకోవడానికి లూలా విజయం మనకు అవకాశాన్నిస్తోంది.

అర్నబ్ తుపానుతో ఏపీ అతలాకుతలం

మొదటిపేజీ తరువాయి - కాన్ఫరెన్స్‌లు, క్షేత్ర స్థాయి పర్యటనలతో పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తూ సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.ఇవాళ పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు ప్రాంతంలో రెండో రోజు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లే ముందు కూడా ఆయన ఉన్నతాధికా రులతో సమీక్ష నిర్వహించారు. విద్యుత్, రహదారులు, సమాచార వ్యవస్థల పునరుద్ధరణలో సాధించిన పురోగతిని అధికారులు ఆయనకు వివరించారు. ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్రస్థాయి సిబ్బందితో మాట్లాడుతూ పనుల పురోగతిని తెలుసుకుంటుం డటంతో, యంత్రాంగం మొత్తం యుద్ధప్రాతిపదికన పనిచేస్తోంది. తుపాను కారణంగా అతలాకుతలమైన వ్యవస్థలను తిరిగి గాడిన పెట్టేందుకు వివిధ శాఖలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. ముఖ్యంగా విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన 5,404 గ్రామాలకు గాను, శుక్రవారం ఉదయం 10 గంటల నాటికి 4,881 గ్రామాలకు (దాదాపు 90%) విద్యుత్‌ను పునరుద్ధరించారు. దెబ్బతిన్న 552 సబ్‌స్టేషన్లలో 513 (93%) తిరిగి పనిచేయడం ప్రారంభించాయి. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు జిల్లాల్లో విద్యుత్ సరఫరా పూర్తిగా పునరుద్ధరి ంచబడింది.అయితే, తుపాను తీవ్రత ఎక్కువగా ఉన్న కోనసీమ,



పశ్చిమ గోదావరి జిల్లాల్లో పనులు ఇంకా కొనసాగుతున్నాయి. కోనసీమలో 316 గ్రామాలకు గాను 87, పశ్చిమ గోదావరిలో 318 గ్రామాలకు గాను 154 గ్రామాల్లోనే విద్యుత్ సరఫరా అందుబాటులోకి వచ్చింది. ఈ రెండు జిల్లాల్లోనే ఇంకా 393 గ్రామాలకు విద్యుత్ అందించాల్సి ఉంది. కృష్ణా జిల్లాలో ఏపీసీపీడీసీఎల్ పరిధిలో ప్రభావితమైన 915 గ్రామాల్లో 867 గ్రామాలకు సరఫరాను పునరుద్ధరించారు. మరోవైపు, దెబ్బతిన్న 1,045 మొబైల్ టవర్లలో 661 పనిచేయడం ప్రారంభించాయి. ఆర్‌అండ్‌బీ రహదారులపై కూలిన 2,270 చెట్లను తొలగించి, 137 చోట్ల నిలిచిపోయిన రాకపోకలను 119 చోట్ల పునరుద్ధరిం చారు.తుపాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ, ఉద్యాన రంగాలు తీవ్రంగా నష్టపోయాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం, 16 జిల్లాల్లో 3,52,254 హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 23,211 హెక్టార్లలో ఉద్యాన పంటలు నీట మునిగాయి. ఈ నష్టంపై వాస్తవ పరిస్థితులను అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు త్వరలో రాష్ట్రంలో పర్యటించనున్నాయి. వారికి క్షేత్రస్థాయిలో జరిగిన నష్టాన్ని వివరించి, గరిష్ఠంగా కేంద్ర సహాయం పొందేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.ఒకవైపు ఇంత నష్టం జరిగినప్పటికీ, కురిసిన భారీ వర్షాలు రాష్ట్ర జల వనరులకు ఊహించని మేలు చేశాయి. అక్టోబర్ 26 నుంచి 29 వరకు కురిసిన వర్షాల వల్ల రాష్ట్రానికి సుమారు 380 టీఎంసీల నీరు లభించినట్లు అధికారులు అంచనా వేశారు. సమర్థ నీటి నిర్వహణ ద్వారా రాష్ట్రంలోని రిజర్వాయర్లలో అదనంగా 4.68 టీఎంసీల నీటిని నిల్వ చేయగా, మరో 5-6 టీఎంసీలు చేరే అవకాశం ఉంది. చిన్న నీటిపారుదల చెరువుల్లోకి 22 టీఎంసీల నీరు చేరగా, భూగర్భ జలాలు 44 టీఎంసీల మేర పెరిగాయి. రాబోయే ఐదు రోజుల్లో గొట్టా బ్యారేజీకి 16.24 టీఎంసీలు, మడ్డువలసకు 12.01 టీఎంసీల వరద నీరు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఉత్తరాఖండ్‌లో కుప్పకూలిన హెలికాప్టర్

మొదటిపేజీ తరువాయి - కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పైలట్‌తో సహా హెలికాప్టర్‌లో ప్రయాణ ిస్తున్న ఐదుగురు యాత్రికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద వార్త అందిన వెంటనే ఉత్తరాఖండ్ పోలీస్, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళ, ఆర్మీ బృందాలు సంయుక్తంగా రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి.అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, మృతుల్లో హెలికాప్టర్ పైలట్ కెప్టెన్ హిమాన్షు సభర్వాల్ కాగా, ప్రయాణికులను ప్రతాప, అరుణ్, శంకర్ గౌడ, సుధీర్ కె, హెచ్.ఎస్. నటరాజాగా గుర్తించారు. వీరంతా కర్ణాటకకు చెందినవారని పోలీసులు తెలిపారు. ప్రమాద స్థలం నుంచి ఆరుగురి మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు ధ్రువీకరించారు. మృతదేహాలను రోడ్డు మార్గం ఉన్న ప్రాంతానికి తరలించే పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.చమోలీ ఎస్పీ సుర్జీత్ సింగ్ పన్వార్ వెల్లడించిన వివరాల ప్రకారం, "ట్రాన్స్ భారత్ ఏవియేషన్" సంస్థకు చెందిన ఈ హెలికాప్టర్ మధ్యాహ్నం 1.12 గంటలకు బద్రీనాథ్ సివిల్ హెలిప్యాడ్ నుంచి బయలుదేరింది. కేవలం రెండు నిమిషాల వ్యవధిలోనే, మధ్యాహ్నం 1.14 గంటల సమయంలో జోషిమఠ్ సమీపంలో హెలికాప్టర్‌తో సంబంధాలు తెగిపోయాయి. హెలికాప్టర్ గాల్లో ఉండగానే అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లడం చూశామని సమీప ప్రాంతాల్లోని స్థానికులు తెలిపారని ఆయన వివరించారు. ఉత్తరాఖండ్ సివిల్ ఏవియేషన్ డెవలప్‌మెంట్ అథారిటీ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. హెలికాప్టర్‌తో కమ్యూనికేషన్ తెగిపోవడంతో పాటు, ట్రాకింగ్ సిస్టమ్ నుంచి కూడా అది అదృశ్యమైనట్లు తెలిపింది.ఈ దుర్ఘటన నేపథ్యంలో, ముందుజాగ్రత్త చర్యగా ట్రాన్స్ భారత్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన అన్ని హెలికాప్టర్ల సేవలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు యూసీడీఏ ప్రకటించింది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న హెలికాప్టర్ ప్రమాదాలపై ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత హరీశ్ రావత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "ఇది చాలా బాధాకరమైన విషయం. రాష్ట్రంలో హెలికాప్టర్ సేవలను సురక్షితంగా మార్చాల్సిన అవసరం ఉంది. వరుసగా ఇలాంటి సంఘటనలు జరగడం ఆందోళన కలిగిస్తోంది. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, తగిన మార్పులు చేయాలి" అని ఆయన డిమాండ్ చేశారు

పేదరికంపై భారత్ గెలుపు ప్రపంచ బ్యాంకు ప్రశంసలు

మొదటిపేజీ తరువాయి - సుమారు 496 మిలియన్ల మంది (దాదాపు 50 కోట్లు) ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని తన తాజా నివేదికలో పేర్కొంది. ఇదే సమయంలో తీవ్ర పేదరికం 27.1 శాతం నుంచి కేవలం 2.6 శాతానికి పడిపోయిందని తెలిపింది. ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన 'అక్టోబర్ 2026 ఇండియా పావర్టీ అండ్ ఈక్విటీ బ్రీఫ్' నివేదిక ప్రకారం,



రోజుకు 4.20 డాలర్ల (సుమారు రూ. 350) కంటే తక్కువ ఆదాయంతో జీవించే జనాభా 2011లో 57.7 శాతం ఉండగా, 2023 నాటికి అది 16.1 శాతానికి తగ్గింది. తీవ్ర పేదరికానికి సూచికగా భావించే రోజుకు 3 డాలర్ల (సుమారు రూ. 250) ఆదాయ పరిమితి కంటే దిగువన ఉన్న వారి సంఖ్య 27.1 శాతం నుంచి 2.6 శాతానికి పడిపోయింది. దేశంలో వినియోగం పెరగడం, ఉపాధి అవకాశాలు మెరుగుపడటం, ఆహార సబ్సిడీల వంటి ప్రభుత్వ సామాజిక బదిలీ పథకాల వల్లే ఈ అద్భుతమైన ప్రగతి సాధ్యమైందని నివేదిక విశ్లేషించింది.ముఖ్యంగా 2017-2023 మధ్య కాలంలో దేశంలో కొత్తగా 134 మిలియన్ల ఉద్యోగాలు సృష్టించబడ్డాయని, ఇందులో గ్రామీణ ప్రాంత మహిళలు వేతనంతో కూడిన పనుల్లోకి రావడం కీలక పాత్ర పోషించిందని ప్రపంచ బ్యాంకు తెలిపింది. అయితే, కొత్తగా వచ్చిన ఉద్యోగాల్లో చాలా వరకు తక్కువ ఉత్పాదకత ఉన్న రంగాల్లోనే ఉండటంతో, ఉద్యోగుల వాస్తవ వేతనాల్లో పెద్దగా మార్పు కనిపించలేదని పేర్కొంది.పేదరికం గణనీయంగా తగ్గినప్పటికీ, దేశంలో ఆదాయ అసమానతలు ఇప్పటికీ తీవ్రంగానే ఉన్నాయి. అత్యధిక వేతనం పొందే మొదటి 10 శాతం మంది ఉద్యోగుల ఆదాయం, అత్యల్ప వేతనం పొందే చివరి 10 శాతం మంది కంటే 13 రెట్లు ఎక్కువగా ఉంది. అలాగే, పట్టణ ప్రాంతాల్లో పేదరికం 8.6 శాతంగా ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఇది 19.3 శాతంగా నమోదైంది. భవిష్యత్తులో పేదరికాన్ని మరింత తగ్గించాలంటే వ్యవసాయేతర రంగాల్లో అధిక ఉత్పాదకత, నాణ్యమైన ఉద్యోగాలను సృష్టించడంపై దృష్టి పెట్టాలని ప్రపంచ బ్యాంకు సూచించింది.

ఏపీలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ముగిసిన ప్రచారం

మొదటిపేజీ తరువాయి - కార్పొరేషన్ల పరిధిలోని 922 డివిజన్లకు గానుఏపీలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ముగిసిన ప్రచారం 118 డివిజన్లలో పోటీ లేకుండానే కూటమి అభ్యర్థులు గెలుపొందారు. పిడుగురాళ్ల, దాచేపల్లి, ప్రొద్దుటూరు, కమలాపురం, రాయచోటి వంటి అనేక చోట్ల ఛైర్‌పర్సన్‌తో సహా అన్ని వార్డులూ ఏకగ్రీవం కావడం కూటమి ప్రభావాన్ని స్పష్టం చేస్తోంది.ఇక, నవంబర్ 1న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పటిష్ఠమైన ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 36,351 మంది పోలీసు సిబ్బందిని బందోబస్తు కోసం మోహరించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక కేంద్రాల్లో డ్రోన్లు, సీసీటీవీ కెమెరాలు, వీడియో నిఘాతో పాటు వెబ్‌కాస్టింగ్ ద్వారా నిరంతరం పర్యవేక్షించనున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. నవంబర్ 3న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. ప్రచారం ముగియడంతో ఇక అందరి దృష్టి నవంబర్ 1న జరిగే పోలింగ్‌పై, ఆ తర్వాత 3న వెలువడనున్న ఫలితాలపైనే నిలిచింది.

ఏపీలో పింఛన్ల పంపిణీకి ఎన్నికల సంఘం అనుమతి

మొదటిపేజీ తరువాయి - వాటిని పంపిణీ చేయాలని స్పష్టం చేసింది.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, పింఛన్ల లబ్ధిదారుల జాబితాలో ఎలాంటి కొత్త పేర్లను చేర్చరాదని, అలాగే పింఛను మొత్తంలో ఎటువంటి మార్పులు చేయరాదని ఎస్ఈసీ తన ఆదేశాల్లో పేర్కొంది. నగదు విత్‌డ్రా చేయడం నుంచి పంపిణీ వరకు మొత్తం ప్రక్రియను అధీకృత ప్రభుత్వ సిబ్బంది మాత్రమే చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ముఖ్య కార్యనిర్వహణాధికారి సమర్పించిన ప్రతిపాదనను పరిశీలించిన తర్వాత ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. పింఛన్ల పంపిణీ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కమిషన్ హెచ్చరించింది. ఈ నిర్ణయంతో ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలగకుండా, లబ్ధిదారులకు పింఛన్లు అందేందుకు మార్గం సుగమమైంది.

రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూములను కాపాడాం

మొదటిపేజీ తరువాయి - వ్యవహారాల్లో కేటీఆర్, బీఆర్ఎస్ నేతల ప్రమేయం ఉందంటూ ఆరోపణలు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 400 ఎకరాల అటవీ భూమి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భూముల అంశాలనూ ప్రస్తావించారు. పద్మాలయ స్టూడియోస్, లాంకో భూముల కేసులను అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పరిష్కరించలేదని కేసీఆర్, హరీశ్‌రావును ప్రశ్నించారు. హరీశ్‌రావు మామ హన్మంతరావుపై కూడా ప్రభుత్వ భూమి ఆక్రమణ ఆరోపణలు చేశారు. ఇవన్నీ ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలే. ప్రభుత్వ భూములను విక్రయించి వచ్చిన నిధులను విద్య, సాగునీరు, వైద్యం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించే ఆలోచనలో ఉన్నట్లు రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ ప్రతిపాదనను రాష్ట్ర మంత్రివర్గం ముందుకు తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. వనరుల సమీకరణ కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం భూముల విక్రయ ప్రతిపాదనలను పరిశీలించి, ఆ నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తిస్తుందని తెలిపారు. మియాపూర్ తీర్పుపై కేసీఆర్, కేటీఆర్ స్పందించాలని, అసెంబ్లీ వేదికగా బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

హైదరాబాద్ టీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆకాశ్



మొదటిపేజీ తరువాయి - రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత తమ పార్టీ అభ్యర్థులను ఖరారు చేశారు. హైదరాబాద్ – రంగారెడ్డి – మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పార్టీ అభ్యర్థిగా ప్రముఖ జర్నలిస్ట్ ఆకాశ్ కొల్లూరు పేరును ప్రకటించారు. సుమారు 20 ఏళ్లుగా జాతీయ మీడియా రంగంలో పనిచేస్తున్న ఆకాశ్ కొల్లూరు... ఇండియాటుడే, రిపబ్లిక్ టీవీ, సీఎన్ఎన్ న్యూస్ 18, డైలీ హంట్ వంటి సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల విద్యను, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గోల్డ్ మెడల్‌తో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. విద్యావంతుడు, జాతీయ మీడియా అనుభవం ఉన్న బీసీ నేత కావడంతో పట్టభద్రుల మద్దతు తమకే లభిస్తుందని టీఆర్ఎస్ ధీమా వ్యక్తం చేస్తోంది.ఇప్పటికే వరంగల్ – ఖమ్మం – నల్గొండ స్థానం నుంచి బీసీ వర్గానికి చెందిన నలమాస శ్రీకాంత్ గౌడ్‌ను టీఆర్ఎస్ బరిలో దింపిన సంగతి తెలిసిందే. తాజా ప్రకటనతో రెండు ఎమ్మెల్సీ స్థానాల్లోనూ బీసీలనే నిలబెట్టినట్లయింది. ఈ ఎన్నికల కోసం హైదరాబాద్ స్థానానికి అబ్జర్వర్‌గా డాక్టర్ చిట్నేని రఘును... రెండు నియోజకవర్గాల ఎన్నికల వ్యూహాలు, వార్ రూమ్ ఇన్‌చార్జ్‌గా న్యాయవాది రామ్ కల్యాణ్ చల్లాను నియమిస్తూ కవిత నిర్ణయం తీసుకున్నారు.

నవంబర్ 30న ఏపీ, తెలంగాణ ఓటర్ల తుది జాబితా

మొదటిపేజీ తరువాయి - మార్పులతో రెండు రాష్ట్రాల్లోనూ ఓటర్ల తుది జాబితా నవంబర్ 30వ తేదీన ప్రచురితం కానుంది.ఈ మేరకు ఎన్నికల సంఘం రెండు రాష్ట్రాల సీఈవోలకు వేర్వేరుగా సమాచారం అందించింది. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులపై వచ్చిన క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి సంబంధించిన గడువును తెలంగాణలో నవంబర్ 26 వరకు, ఆంధ్రప్రదేశ్‌లో నవంబర్ 20 వరకు పొడిగించింది. వాస్తవానికి పాత షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నవంబర్ 9న, ఆంధ్రప్రదేశ్‌లో అక్టోబర్ 30నే తుది జాబితా విడుదల కావాల్సి ఉంది. అయితే, క్షేత్రస్థాయిలో ప్రక్రియ ఇంకా పూర్తి కాకపోవడంతో సీఈవోల అభ్యర్థన మేరకు ఈసీ గడువును పొడిగించింది.సవరించిన షెడ్యూల్ వివరాలను క్షేత్రస్థాయి అధికారులందరికీ తెలియజేయాలని, మీడియా ద్వారా ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని ఈసీ తమ ఆదేశాల్లో స్పష్టం చేసింది. అదేవిధంగా మార్పు చేసిన షెడ్యూల్ గురించి రాజకీయ పార్టీలకు కూడా రాతపూర్వకంగా సమాచారం అందించాలని సూచించింది. ప్రత్యేక సవరణ ప్రక్రియ ప్రారంభానికి ముందు తెలంగాణలో 3,38,26,448 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,64,87,213 మంది మాత్రమే తమ వివరాలను నమోదు చేసుకున్నారు. మిగిలిన 73,39,235 మంది ఓటర్లను వలస వెళ్లినవారు, మరణించినవారు, చిరునామా మారినవారు, నకిలీ ఓట్ల (ూూణ) కేటగిరీ కింద గుర్తించి డ్రాఫ్ట్ జాబితా నుంచి తొలగించారు.అక్టోబర్ 29 నాటికి అందిన సమాచారం ప్రకారం.. తెలంగాణలో జారీ చేసిన 92,88,188 నోటీసులకు గానూ 92,81,189 నోటీసులు ఓటర్లకు అందజేశారు. వీటిలో 92,08,443 నోటీసులపై విచారణ పూర్తయింది. ఇప్పటివరకు మొత్తం 2,59,22,684 మంది ఓటర్ల పేర్లను తుది జాబితాలో చేర్చడానికి అధికారులు ఆమోదం తెలిపారు.వీరిలో 59,31,395 మంది ఓటర్ల విషయంలో ఉన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించారు. మరో 30,64,168 మందిని 2002 నాటి జాబితా నుంచి మ్యాపింగ్ చేశారు. విచారణ అనంతరం 50,690 మంది ఓటర్లు జాబితాలో చేరడానికి అర్హులు కారని అధికారులు తేల్చారు.ఇక, ఆంధ్రప్రదేశ్ విషయానికొస్తే.. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి 44,28,858 నోటీసులపై విచారణ పూర్తయింది. వీరిలో 42,55,630 మంది ఓటర్ల పేర్లను తుది జాబితాలో చేర్చడానికి ఆమోదం లభించింది. పరిశీలన తర్వాత 1,73,662 మంది ఓటర్లు జాబితాలో చోటు దక్కించుకోవడానికి అర్హులు కారని అధికారులు నిర్ధారించారు.

మూసీ ప్రక్షాళనకు మేము వ్యతిరేకం కాదు

మొదటిపేజీ తరువాయి - తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనను తమ పార్టీ వ్యతిరేకించడం లేదని, అయితే 'గాంధీ సరోవరం' పేరిట పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. పేదల ఇళ్లకు ఎలాంటి నష్టం జరగకుండా మూసీని శుభ్రపరిచే ప్రణాళికలు ప్రభుత్వం సిద్ధం చేయాలని సూచించారు. ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం, మూసీ ప్రక్షాళన పేరుతో వేల కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధమవ్వడం విచిత్రంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ఆయన ప్రశ్నించారు.ఢిల్లీలో విపక్షాలు తలపెట్టిన 'మాక్ పార్లమెంట్'పైనా రాంచందర్ రావు తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ నేతలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో యూపీఏ హయాంలో ములాయం సింగ్ యాదవ్ నాయకత్వంలో మాక్ పార్లమెంట్ నిర్వహిస్తే, దాన్ని ఎందుకు నిర్వహిస్తున్నారని సోనియా గాంధీ ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశారు. పార్లమెంట్‌ను ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించిన కాంగ్రెస్ నేత, మాజీ స్పీకర్ మీరా కుమార్ విషయాన్ని ప్రస్తావిస్తూ... ఇప్పుడు అదే కాంగ్రెస్ నేతలు రాజకీయ స్వలాభం కోసం ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

హైదరాబాద్‌కు జనవరి నుంచి 8 నెలల పాటు భారీ నీటి కష్టాలు

మొదటిపేజీ తరువాయి - హైదరాబాద్ నగరానికి 8 నెలల పాటు తీవ్ర నీటి కష్టాలు తప్పవని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. మంజీరా, సింగూరు జలాశయాలు అడుగంటిపోవడంతో సుమారు రోజుకు 100 మిలియన్ గ్యాలన్ల నీటి కొరత ఏర్పడనుందని ఆయన తెలిపారు. ఈ ప్రభావం వచ్చే ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ వరకు ఉంటుందని హెచ్చరించారు.ప్రాజెక్టులలో నీటి మట్టాలు పడిపోవడం, భూగర్భ జలాలు తగ్గడంతో సమస్య తీవ్రంగా మారిందని అశోక్ రెడ్డి వివరించారు. ఈ కొరతను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గోదావరి నుంచి 100 కృష్ణా నది నుంచి 10-15 వీ+ణ, ఉస్మాన్‌సాగర్ నుంచి మరో 5 వీ+ణ నీటిని నగరానికి తరలించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ చర్యల ద్వారా 60 శాతం కొరతను భర్తీ చేయగలిగినా, మరో 20 నుంచి 40 శాతం నీటి ఎద్దడి కొనసాగుతుందని ఆయన అంగీకరించారు.ఈ నీటి సంక్షోభం ప్రభావం నగరంలోని ఏడు నియోజకవర్గాలపై అధికంగా ఉంటుందని అశ

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక
శనివారం 31 - 10 - 2026

కళ్యాణదుర్గం మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై ఆర్డీవో, డీఎస్పీల సమీక్ష



కళ్యాణదుర్గం (తెలుగు కలం) అక్టోబర్ 30 : ప్రతినిధి : నవంబర్ 01న కళ్యాణదుర్గం పట్టణంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అధికారుల బృందం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. గౌరవ రెవెన్యూ డివిజనల్ అధికారి **(RDO),** గౌరవ డీఎస్పీల ఉమ్మడి ఆధ్వర్యంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎలక్షన్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ మరియు ఇతర సిబ్బందితో ఒక ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పోలింగ్ స్టేషన్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్ల వద్ద చేపట్టాల్సిన భద్రతా చర్యలు, మౌలిక వసతులపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అసాంఘిక సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సమావేశం అనంతరం అధికారులు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ పరిశీలించి ఏర్పాట్ల పురోగతిని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.

అర్బన్ స్థానిక సంస్థల ఎన్నికల వేళ మద్యం దుకాణాల మూసివేత

అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశాలు



అనంతపురం (తెలుగు కలం) అక్టోబర్ 30 : జిల్లాలో జరగనున్న అర్బన్ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ మరియు పారదర్శక ఓటింగ్ ప్రక్రియ కోసం మద్యం అమ్మకాలపై పూర్తి స్థాయి నిషేధం విధిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ అధికారికంగా ప్రకటించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు గుత్తి, గుంతకల్, తాడిపత్రి, కళ్యాణదుర్గం మరియు రాయదుర్గం పురపాలక సంఘాల పరిధిలోని ప్రాంతాల్లోనూ, వాటి చుట్టుపక్కల 5 కిలోమీటర్ల మేర ఉన్న ప్రాంతాల్లో మద్యం విక్రయాలు పూర్తిగా నిలిచిపోనున్నాయి. ఈ నిషేధం అక్టోబర్ 30, 2026 సాయంత్రం 5:00 గంటల నుంచి నవంబర్ 01, 2026 వరకు అమలులో ఉంటుంది. ఒకవేళ నవంబర్ 02వ తేదీన ఎక్కడైనా రీపోలింగ్ నిర్వహించాల్సి వస్తే ఆ రోజున కూడా, అలాగే నవంబర్ 03, 2026 ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయి. ఈ కాలవ్యవధిలో లిక్కర్ షాపులు, బార్లు, మిలిటరీ క్యాంటీన్లు, ఎ1-1 లైసెన్స్ కలిగిన దుకాణాలు, ఎ1ూ మరియు ఎ1ఖీ కల్లు దుకాణాలతో పాటు డిస్టిలరీలు, బ్రూవరీలను కూడా మూసివేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. నియమావళిని ఉల్లంఘించి అక్రమంగా విక్రయాలు జరిపితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

గుత్తి మోడల్ స్కూల్‌లో

బాల్య వివాహాలు, లింగ వివక్షతపై అవగాహన సదస్సు





గుత్తి (తెలుగు కలం) అక్టోబర్ 30 : ప్రతినిధి : అనంతపురం జిల్లా గుత్తిలోని మోడల్ స్కూల్‌లో బేతాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థినులకు బాల్యవివాహాల వ్యతిరేక చట్టం, ఆడబిడ్డల ప్రాముఖ్యత, లింగ వివక్షత మరియు మహిళా, పిల్లల హక్కుల చట్టాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డిప్యూటీ హెచ్ఈఓ సి. వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లింగ వివక్షత మహిళా అభివృద్ధికి మరియు సాధికారతకు పెద్ద ముసుపెడుతున్న ప్రధాన అవరోధమని పేర్కొన్నారు. యుక్తవయసులో పిల్లలు గర్భం దాల్చడం వల్ల ఆడపిల్లల శారీరక, మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని, అనేక రోగాల బారిన పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, బాల్య వివాహాల వల్ల శిశు మరణాలు, మాతృ మరణాలు సంభవించే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు. విద్యను ప్రోత్సహించడం ద్వారా మాత్రమే లింగ వివక్షత మరియు బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతలను పూర్తిగా నివారించవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా దోమలు గుడ్లు పెట్టడానికి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. దోమల వ్యాప్తి పెరిగితే దోమకాటు ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, మెదడువాపు వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి. ప్రసన్న కుమారి, ఆరోగ్య కార్యకర్త జబి ఉల్లాతో పాటు ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

రాయదుర్గం మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై

సమీక్ష నిర్వహించిన డివిజన్ అధికారులు



రాయదుర్గం (తెలుగు కలం) అక్టోబర్ 30 :ప్రతినిధి : రాయదుర్గం పట్టణంలో నవంబర్ 01, 2026న జరగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కళ్యాణదుర్గం గౌరవ రెవెన్యూ డివిజనల్ అధికారి **(RDO)** మరియు గౌరవ ఱస్రా గార్ల ఉమ్మడి ఆధ్వర్యంలో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమీక్షలో రాయదుర్గం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎలక్షన్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ మరియు ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూమ్‌లు మరియు కౌంటింగ్ హాళ్ల వద్ద అవసరమైన అన్ని మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. పోలింగ్ సమయంలో ఏ ఒక్క కేంద్రం వద్ద కూడా అసాంఘిక సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని, ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చే ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ?సమావేశం అనంతరం అధికారులు ప్రభుత్వ మోడల్ పాఠశాలను సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ హాల్ పరిశీలన చేసి ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

పోస్టల్ బ్యాలెట్ గడువు పొడిగింపు

పోలింగ్ సిబ్బందికి శుభవార్త

అనంతపురం(తెలుగు కలం) అక్టోబర్ 30 :అనంతపురం జిల్లాలో ఎం.పి.టి.సి **(MPTC),** జెడ్.పి.టి.సి **(ZPTC)** ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాల గడువును నవంబర్ 3, 2026 వరకు పొడిగిస్తూ జిల్లా యంత్రాంగం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి **(CEO),** అదనపు జిల్లా ఎన్నికల అధికారి శ్రీమతి పి.విజయలక్ష్మి శుక్రవారం ఒక అధికారిక ప్రకటన ద్వారా వెల్లడించారు. గతంలో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం రిటర్నింగ్ అధికారుల **(RO)** కార్యాలయాలలో ఈ ఫెసిలిటేషన్ కేంద్రాల సేవలు అక్టోబర్ 30, 2026 నుండి నవంబర్ 1, 2026 వరకు మాత్రమే అందుబాటులో ఉండాల్సి ఉంది. అయితే, ఎన్నికల విధుల్లో నిరంతరం నిమగ్నమై ఉన్న సిబ్బంది మరియు ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఎలాంటి ఇబ్బంది లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తగిన సమయం కల్పించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సదుపాయాన్ని నవంబర్ 3 వరకు పొడిగించినట్లు సీఈఓ పి.విజయలక్ష్మి తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బంది అందరూ ఈ పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకొని, సంబంధిత ఫెసిలిటేషన్ కేంద్రాలలో తమ పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ నిర్ణయానికి సంబంధించి జిల్లాలోని అందరు రిటర్నింగ్ అధికారులు **(ROs),** సహాయ రిటర్నింగ్ అధికారులు మరియు ఎం.పి.డి.ఓ **(MPDO)**లకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు.

ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా పటిష్ట బందోబస్తు

శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్



పుట్టపర్తి (తెలుగు కలం) అక్టోబర్ 30 : ప్రతినిధి : శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా రానున్న మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛగా, స్వచ్ఛందంగా, నిష్పక్షపాతంగా, మరియు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే ముఖ్య ధ్యేయంగా పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ (ఐపీఎస్) తెలిపారు. నవంబర్ 1వ తేదీ ఆదివారం నాడు జిల్లా పరిధిలోని పుట్టపర్తి, హిందూపురం, కదిరి, పెనుకొండ, మడకశిర, మరియు ధర్మవరం మున్సిపాలిటీల్లో పోలింగ్ ప్రక్రియ జరగనుండటంతో సర్వత్రా పకడ్బందీ బందోబస్తును సిద్ధం చేశారు. ఈ ఎన్నికల భద్రతా విధుల కోసం సుమారు 1,500 మంది పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా నియమించినట్లు ఎస్పీ వివరించారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలను వారి సున్నితత్వ ఆధారంగా సాధారణ, సమస్యాత్మక (సెన్సిటివ్), మరియు అత్యంత సమస్యాత్మక (హైపర్ సెన్సిటివ్) కేంద్రాలుగా వర్గీకరించి, ఆయా ప్రాంతాల పరిస్థితులకు అనుగుణంగా భద్రతా చర్యలు ముమ్మరం చేశారు. సివిల్ పోలీసులతో పాటు ఏఆర్, స్పెషల్ పార్టీలు, మరియు ఏపీఎస్పీ బలగాలను క్షేత్రస్థాయిలో మోహరించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక పోలీసు బృందాలు, రూట్ మొబైల్స్, మరియు 61 స్ట్రైకింగ్ ఫోర్సులతో నిరంతర గస్తీ పర్యవేక్షణ కొనసాగుతోంది. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే స్పందించేందుకు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సులను కూడా సిద్ధంగా ఉంచారు. ఎన్నికల నియమావళి పక్కాగా అమలయ్యేలా బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163, పోలీస్ యాక్ట్ సెక్షన్ 30లతో పాటు 144 సెక్షన్ అమలులో ఉంచారు. ప్రతి పోలింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో కఠిన ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీసులు స్పష్టం చేశారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేదా ఘర్షణలు చోటుచేసుకోకుండా అదనపు బలగాలను మోహరించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. బయటి వ్యక్తుల అక్రమ ప్రవేశాన్ని అరికట్టడంతో పాటు అక్రమ నగదు, మద్యం రవాణాను నియంత్రించేందుకు సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా, పోలింగ్ కేంద్రాలు మరియు వాటి పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా కొనసాగుతుంది. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభపెట్టడం, బెదిరింపులకు దిగడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం, లేదా అల్లర్లకు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం అతి కఠినమైన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు మరియు ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సంఘటనలు లేదా ఎన్నికల అక్రమాలు ఏవైనా జరిగితే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తికావడానికి జిల్లా పోలీసు యంత్రాంగానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మార్కాపురం మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట భద్రత

800 మంది పోలీసులతో బందోబస్తు ఎస్పీ పంకజ్ కుమార్ మీనా



మార్కాపురం(తెలుగు కలం) అక్టోబర్ 30 :ప్రతినిధి : మార్కాపురం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను అత్యంత ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా మరియు నిష్పాక్షికంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) పంకజ్ కుమార్ మీనా వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ సుఫీలంగా పూర్తయ్యేందుకు సుమారు 800 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తును మోహరించినట్లు ఆయన తెలిపారు. ?ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలు అయ్యేలా చూసేందుకు ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను రంగంలోకి దించామని, సరిహద్దు ప్రాంతాలు మరియు కీలకమైన మార్గాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు, నిఘా కొనసాగిస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ఓటింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్సులను భద్రపరిచే మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి స్ట్రాంగ్ రూముల వద్ద రెండు అంచెల (టూ-టైర్) భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. బ్యాలెట్ బాక్సుల సేఫ్ తరలింపు నుంచి కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ?ప్రస్తుతం నియోజకవర్గవ్యాప్తంగా సెక్షన్ 144 అమల్లో ఉన్నందున నిబంధనలకు విరుద్ధంగా ప్రజలు, రాజకీయ నాయకులు ఎక్కడా గుంపులుగా చేరరాదని హెచ్చరించారు. ప్రవర్తనా నియమావళిని (కోడ్ ఆఫ్ కండక్ట్) అందరూ తప్పనిసరిగా పాటించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఎన్నికలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజాస్వామ్య పండుగలా జరిగే ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీసు శాఖకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఎస్పీ పంకజ్ కుమార్ మీనా విజ్ఞప్తి చేశారు.

ఉయ్యూరు మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశం



ఉయ్యూరు (తెలుగు కలం) అక్టోబర్ 30 :ప్రతినిధి : కృష్ణా జిల్లాలో రెండవ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్వహించనున్న ఉయ్యూరు మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపును ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఉయ్యూరులోని ఏజీఎస్‌జీ సిద్ధార్థ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులకు శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం నుంచి ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశనూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) హ్యాండ్‌బుక్‌లోని నిబంధనలను క్షుణ్ణంగా చదివి, తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. సిబ్బందికి అనుమానాలు నివృత్తి చేసేందుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో పాటు మాక్ కౌంటింగ్ నిర్వహించి క్షేత్రస్థాయి అనుభవం కల్పించాలని శిక్షణ నిర్వాహకులకు స్పష్టం చేశారు. ప్రతి ఓటు లెక్కింపును సంబంధిత కౌంటింగ్ ఏజెంట్లు, అబ్జర్వర్లు, రిటర్నింగ్ అధికారుల పరిశీలనకు స్పష్టంగా చూపించిన అనంతరమే కేటాయించిన టేబుళ్లపై ఉంచాలని, లెక్కింపులో అత్యంత అప్రమత్తత అవసరమని స్పష్టం చేశారు. అనంతరం అదే ప్రాంగణంలో ఉన్న పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సిబ్బందికి ఎన్నికల సామగ్రిని క్రమబద్ధంగా, వేగవంతంగా అందజేసి, వారు ఎక్కువ సమయం వేచి ఉండకుండా ముందస్తు ప్రణాళికతో తమ తమ పోలింగ్ స్టేషన్లకు పంపేలా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ కలెక్టర్‌లను ఆదేశించారు. ?కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను కూడా కలెక్టర్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి ఇండోర్ స్టేడియంలోని కౌంటింగ్ హాల్ వరకు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్, బారికేడ్లను తనిఖీ చేసి, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ ఉండాలని పోలీసు అధికారులకు ఆదేశాలిచ్చారు. కౌంటింగ్ హాల్‌లో టేబుళ్లు, కుర్చీలు, సిబ్బంది కూర్చునే వసతులు, ఫెన్సింగ్ ఏర్పాట్లను సమీక్షించి, విధుల్లో ఉండే సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. సుభాష్ చంద్రబోస్, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్, ఎంపీడీవో మరియు ఇతర ఎన్నికల అధికారులు, కౌంటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

హామీల నెరవేర్చే లక్ష్యంతో కూటమి పాలన పరుగులు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం ప్రగతికి రూ.1,350 కోట్లు: ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చేలా ప్రాజెక్టులు విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే కాలవ



రాయదుర్గం(తెలుగు కలం) అక్టోబర్ 30 : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారం, మంత్రి నారా లోకేష్ చొరవతో రాష్ట్రంలో పాలనా యంత్రాంగం పరుగులు పెడుతోందని కొనియాడారు. శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బిజెపి,జనసేన నియోజవర్గం ఇన్చార్జులు జింక వసుంధర, మంజునాథ్ గౌడ్ తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.?కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం చుట్టిందని కాలవ తెలిపారు. 2024 ఏప్రిల్ నుంచి బకాయిలతో కలిపి సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు అందించామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించామని వివరించారు. రాయలసీమలో ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందుకు భారీ వ్యయంతో 'హార్టికల్చర్ హబ్' ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నట్లు వెల్లడించారు. హంద్రీ-నీవా ప్రాజెక్టులో భాగంగా జీడిపల్లి--భైరవానితిప్ప, జీడిపల్లి--పేరూరు ప్రాజెక్టుల పనులను వేగవంతం చేస్తున్నామని, ఇవి పూర్తయితే రాయలసీమ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాయదుర్గం అభివృద్ధికి రూ.1,350 కోట్లు:

గడిచిన రెండేళ్ల కాలంలో రాయదుర్గం నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి రూ.1,350 కోట్ల నిధులు సమీకరించి వివిధ సంక్షేమ, అభివృద్ధి పనులను చేపట్టామని ఎమ్మెల్యే వివరించారు. పట్టణంలో తాగునీటి సరఫరా వ్యవస్థ విస్తరణతో పాటు ప్రధాన రహదారులు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పార్కుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరిచేందుకు రూ.28 కోట్లతో పనులు చేపట్టనున్నామని, మరో రూ.30 కోట్లతో పార్కులు, సీసీ రోడ్ల విస్తరణకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, కూటమి అభ్యర్థులకు ప్రజలు ఆప్యాయంగా స్వాగతం పలుకుతున్నారని తెలిపారు. భవిష్యత్తు అభివృద్ధిని కాంక్షిస్తూ టిడిపి చైర్మన్ అభ్యర్థి టెంకశాల హనుమంతు, 40 వార్డుల్లో కౌన్సిలర్లుగా పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ?ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాచవరంలో మళ్లీ ఓఎన్జీసీ గ్యాస్ లీకేజ్

తక్షణ చర్యలతో తప్పిన పెను ప్రమాదం



పి.గన్నవరం (తెలుగు కలం) అక్టోబర్ 30 :డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గ పరిధిలోని మాచవరం గ్రామంలో శుక్రవారం మరోసారి ఓఎన్జీసీ గ్యాస్ లీకేజీ కలకలం రేపింది. వ్యవసాయ పొలాల్లో గుండా వెళ్తున్న పైప్‌లైన్ నుండి ఉన్నట్టుండి గ్యాస్ లీక్ అవ్వడంతో తీవ్ర దుర్వాసన వెలువడి, స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ?సమాచారం అందుకున్న వెంటనే ఓఎన్జీసీ సాంకేతిక సిబ్బంది మరియు జిల్లా యంత్రాంగం అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాయి. ఘటనా స్థలానికి చేరుకున్న నిపుణుల బృందం సకాలంలో స్పందించి రిపేర్ పనులు చేపట్టి, లీకేజీని పూర్తిగా అదుపులోకి తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పింది. లీకేజ్ అదుపులోకి రావడంతో గ్రామస్తులు తీవ్ర నిరసనల అనంతరం ఊపిరి పీల్చుకున్నారు. ?ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడి వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ మరియు ఎమ్మెల్యే, గ్యాస్ లీకేజీకి దారితీసిన సాంకేతిక కారణాల గురించి, చేపట్టిన సహాయక చర్యల వివరాలను ఓఎన్జీసీ ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో గ్రామ ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టి, పైప్‌లైన్లకు రక్షణ కల్పించాలని అధికారులను కఠినంగా ఆదేశించారు.

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో

ముస్లిం సోదరుల మద్దతు కోరిన మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



గుంతకల్లు(తెలుగు కలం) అక్టోబర్ 30 :ప్రతినిధి : అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలో నవంబర్ 1వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. స్థానిక మున్సిపల్ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా కూటమి నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే రామగౌని జితేంద్ర గౌడ్ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఆయన గుంతకల్లు పట్టణంలోని మసీదు సమీపంలో ముస్లిం సోదరులను కలిసి మాట్లాడారు. కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి యశోద గౌడ్‌తో పాటు, పట్టణంలోని 48 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల విజయానికి మద్దతు తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బ్యాలెట్ పేపర్ నమూనాలో నాలుగో వరుసలో ఉన్న తెలుగుదేశం/కూటమి గుర్తు అయిన సైకిల్ గుర్తుపై ఓటు వేసి, చైర్మన్ అభ్యర్థి యశోద గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే కూటమి అభ్యర్థులందరినీ గెలిపించడం ద్వారా పట్టణాభివృద్ధికి బాటలు వేయవచ్చని పేర్కొంటూ, 48 వార్డు

రాయదుర్గంలో కూటమి ప్రచార సునామీ అభివృద్ధికి పట్టం కట్టాలని కాలువ పిలుపు!

మున్సిపాలిటీపై కూటమి జెండా ఎగరడం ఖాయం

ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ధీమా

హోరెత్తిన రోడ్ షో.. జనసంద్రమైన రాయదుర్గం పురవీధులు

మూగబోయిన మైకులు..

అట్టహాసంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం

ప్రగతి ఆగకూడదంటే కూటమితోనే సాధ్యం: టంకశాల

హనుమంతును గెలిపించాలని పిలుపు





(తెలుగు కలం) అక్టోబర్ 30 :రాయదుర్గం పురపోరు రణరంగంగా మారింది! మున్సిపల్ ఎన్నికల సమరంలో ప్రచార మైకులు మూగబోయాయి. అయితే ముగింపు రోజున కూటమి శ్రేణులు ప్రదర్శించిన ప్రజా బలం ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. మున్సిపల్ పీఠంపై కూటమి జెండా ఎగరడం ఖాయమంటూ రాయదుర్గం పురవీధులు నినదించాయి.ప్రచార ఆఖరి రోజున రాయదుర్గం పట్టణంలో పసుపు, కాషాయం, సేన జెండాలు హోరెత్తాయి. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, టీడీపీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి టంకశాల హనుమంతు నేతృత్వంలో నిర్వహించిన మెగా రోడ్ షో జనసంద్రంగా మారింది. స్థానిక సీతారామాంజనేయ కళ్యాణ మండపం వద్ద మొదలైన ఈ ప్రచారం వినాయక సర్కిల్, లక్ష్మీ బజార్ మీదుగా పార్టీ కార్యాలయం వరకూ అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. నలభై వార్డుల అభ్యర్థులతో పాటు వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తల కేరింతలతో పట్టణ వీధులన్నీ మార్మోగిపోయాయి. దారిపొడవునా ఎమ్మెల్యే ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారం సాగింది. ప్రజలు హారతులు పడుతూ, పూలవర్షం కురిపిస్తూ కూటమి నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయదుర్గం సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కేవలం కూటమి పాలనతోనే సాధ్యమన్నారు.పట్టణ ప్రగతి రథం ఆగకుండా సాగాలంటే మున్సిపాలిటీలో కూటమి విజయం అత్యంత కీలకమని తెలిపారు.చైర్మన్ అభ్యర్థి టంకశాల హనుమంతుతో పాటు నలభై వార్డుల అభ్యర్థులనూ భారీ మెజార్టీతో గెలిపించి, రాయదుర్గాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా మార్చుకునేందుకు ప్రజలంతా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల నుంచి వెల్లువెత్తుతున్న ఈ అపూర్వ స్పందన కూటమి ఘన విజయానికి స్పష్టమైన సంకేతమని శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ప్రచార ఘట్టం ముగియడంతో ఇక అందరి కళ్లూ పోలింగ్ తీర్పుపైనే పడ్డాయి. రాయదుర్గం మున్సిపల్ పీఠం ఎవరి సొంతం కానుందో వేచి చూడాలి.

ధర్మవరం మున్సిపల్ ఎన్నికలు 1,500 మంది పోలీసులతో భారీ బందోబస్తు

జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్





ధర్మవరం (తెలుగు కలం) అక్టోబర్ 30 :శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించడమే తమ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ తెలిపారు. నవంబర్ 1వ తేదీన ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలో జరగనున్న పోలింగ్ ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. ?ఎన్నికల భద్రతా విధులకు సంబంధించి సుమారు 1,500 మంది పోలీసు సిబ్బందిని నియమించినట్లు ఎస్పీ వివరించారు. పోలింగ్ కేంద్రాలను సాధారణ, సమస్యాత్మక (సెన్సిటివ్), అత్యంత సమస్యాత్మక (హైపర్ సెన్సిటివ్) ప్రాంతాలుగా విభజించి, ప్రతి కేంద్రం వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సివిల్ పోలీసులతో పాటు ఏఆర్, స్పెషల్ పార్టీలు, ఏపీఎస్పీ బలగాలను కూడా మోహరించినట్లు పేర్కొన్నారు. ?శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక పోలీసు బృందాలు, రూట్ మొబైల్స్, 61 స్ట్రైకింగ్ ఫోర్సుల ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తక్షణమే స్పందించేందుకు ప్రత్యేక బలగాలను సిద్ధంగా ఉంచారు. ?ఎన్నికల నియమావళి అమలులో భాగంగా పోలీస్ యాక్ట్‌లోని సెక్షన్ 30, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 163 నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు విధించారు. సమస్యాత్మక ప్రాంతాలలో అదనపు బలగాల మోహరింపుతో పాటు సీసీ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఏర్పాటు చేశారు. అక్రమ నగదు, మద్యం రవాణా నియంత్రణకు సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశారు. ఓటర్లను ప్రలోభపెట్టడం, బెదిరించడం లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలందరూ ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఏవైనా అక్రమాలు జరిగితే వెంటనే పోలీసు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఉయ్యూరు మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు పకడ్బంది ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశం



ఉయ్యూరు (తెలుగు కలం) అక్టోబర్ 30 : ప్రతినిధి : కృష్ణా జిల్లాలో రెండవ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్వహించనున్న ఉయ్యూరు మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపును ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఉయ్యూరులోని ఏజీఎస్‌జీ సిద్ధార్థ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులకు శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం నుంచి ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశనూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) హ్యాండ్‌బుక్‌లోని నిబంధనలను క్షుణ్ణంగా చదివి, తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. సిబ్బందికి అనుమానాలు నివృత్తి చేసేందుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో పాటు మాక్ కౌంటింగ్ నిర్వహించి క్షేత్రస్థాయి అనుభవం కల్పించాలని శిక్షణ నిర్వాహకులకు స్పష్టం చేశారు. ప్రతి ఓటు లెక్కింపును సంబంధిత కౌంటింగ్ ఏజెంట్లు, అబ్జర్వర్లు, రిటర్నింగ్ అధికారుల పరిశీలనకు స్పష్టంగా చూపించిన అనంతరమే కేటాయించిన టేబుళ్లపై ఉంచాలని, లెక్కింపులో అత్యంత అప్రమత్తత అవసరమని స్పష్టం చేశారు. అనంతరం అదే ప్రాంగణంలో ఉన్న పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సిబ్బందికి ఎన్నికల సామగ్రిని క్రమబద్ధంగా, వేగవంతంగా అందజేసి, వారు ఎక్కువ సమయం వేచి ఉండకుండా ముందస్తు ప్రణాళికతో తమ తమ పోలింగ్ స్టేషన్లకు పంపేలా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ కలెక్టర్‌లను ఆదేశించారు. ?కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను కూడా కలెక్టర్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి ఇండోర్ స్టేడియంలోని కౌంటింగ్ హాల్ వరకు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్, బారికేడ్లను తనిఖీ చేసి, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ ఉండాలని పోలీసు అధికారులకు ఆదేశాలిచ్చారు. కౌంటింగ్ హాల్‌లో టేబుళ్లు, కుర్చీలు, సిబ్బంది కూర్చునే వసతులు, ఫెన్సింగ్ ఏర్పాట్లను సమీక్షించి, విధుల్లో ఉండే సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. సుభాష్ చంద్రబోస్, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్, ఎంపీడీవో మరియు ఇతర ఎన్నికల అధికారులు, కౌంటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ విజయమే లక్ష్యంగా చిన్నవడగూరు దివాకర్ రెడ్డి విస్తృత పర్యటన





పెద్దవడుగూరు (తెలుగు కలం) అక్టోబర్ 30 : ప్రతినిధి : పెద్దవడుగూరు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం పరాకాష్టకు చేరింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల బరిలో నిలిచిన పార్టీ అభ్యర్థుల విజయమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఇందులో భాగంగా మండల టీడీపీ ముఖ్య నాయకుడు చిన్నవడగూరు దివాకర్ రెడ్డి శుక్రవారం పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి టీడీపీ అభ్యర్థుల తరపున ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. దివాకర్ రెడ్డి తన ప్రచార పర్యటనను కోటకొండ గ్రామం నుంచి ప్రారంభించారు. అక్కడి నుంచి వరుసగా మొలకతాల, రాంపురం, చిట్టూరు, రామరాజుపల్లి మరియు దిమ్మగుడి గ్రామాల్లో పర్యటించారు. ప్రచారంలో భాగంగా ప్రతి గ్రామంలోనూ ప్రజలు, ఓటర్లతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా ఓటర్లను అభ్యర్థించారు. ఈ పర్యటనలో ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి మరియు ప్రజల సమస్యల పరిష్కారానికి సమర్థవంతమైన ప్రజాప్రతినిధులు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే టీడీపీ అభ్యర్థులకు ప్రజలందరూ సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు. ఎన్నికల వేళ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా శ్రమించి ప్రతి ఓటరును కలిసి, పార్టీ అభ్యర్థుల విజయానికి దిశానిర్దేశం చేస్తూ పిలుపునిచ్చారు. ఐదు కీలక గ్రామాల్లో సాగిన ఈ విస్తృత ప్రచారంతో మండలంలోని టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ప్రచార కార్యక్రమం విజయవంతం కావడంతో నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో మండల కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డితో పాటు ముఖ్య నాయకులు కేశవరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, తలారి విశ్వనాథ్, మరో నాగేశ్వర్ రెడ్డి, నారాయణ రెడ్డి, తలారి శివ, పోతుల శివలతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహభరితంగా ముందుకు నడిపించారు.

ధర్మవరంలో తీవ్ర విషాదం ఎన్నికల ప్రచారంలో

ఉన్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి భార్య ఆకస్మిక మృతి





ధర్మవరం (తెలుగు కలం) అక్టోబర్ 30 : ప్రతినిధి : శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. 23వ వార్డు పీఆర్టీ వీధికి చెందిన చేనేత కార్మికురాలు సింహం అనసూయ (45) గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఆమె భర్త సింహం రామాంజనేయులు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున 23వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. పట్టణంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతున్న సమయంలో అనసూయ హఠాత్తుగా తీవ్ర గుండెపోటుకు గురై కన్నుమూశారు. భర్త గెలుపు కోసం చురుగ్గా పాల్గొంటున్న ఆమె ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. వార్డు ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఈ వార్త విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వెంటనే బాధితుని నివాసానికి చేరుకున్నారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, శోకసంద్రంలో ఉన్న రామాంజనేయులుతో పాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు. ఈ కష్ట సమయంలో పార్టీ మరియు నాయకత్వం వారికి అండగా ఉంటాయని అభయం ఇచ్చారు. ఈ విషాద ఘటనతో 23వ వార్డులో ప్రచార వాతావరణం ఒక్కసారిగా మూగబోయింది.

అనంతపురంలో రైలు కిందపడి డిగ్రీ విద్యార్థి మృతి



అనంతపురం (తెలుగు కలం) అక్టోబర్ 30 :ప్రతినిధి : అనంతపురం జిల్లాలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. శుక్రవారం తెల్లవారుజామున ఒక రైలు కిందపడి 21 ఏళ్ల డిగ్రీ విద్యార్థి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని అనంతపురంలోని హమాలి కాలనీకి చెందిన షేక్ మహమ్మద్ ఫయాజ్‌గా పోలీసులు గుర్తించారు. అతను జాఫర్ కుమారుడు. మహమ్మద్ ఫయాజ్ స్థానిక ఎస్.ఎస్.బి.ఎన్ డిగ్రీ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్నాడు. సమాచారం ప్రకారం, రాప్తాడు సమీపంలోని పండమేరు రైల్వే బ్రిడ్జిపై శుక్రవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. అయితే, అతను రైలు కిందపడటానికి గల స్పష్టమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థి మృతికి గల పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడికానున్నాయి.

అల్లర్లకు పాల్పడితే పీడీ యాక్ట్, రౌడీషీట్లు ఖాయం

మున్సిపల్ ఎన్నికల వేళ పోలీసుల కఠిన హెచ్చరికలు



అనంతపురం (తెలుగు కలం) అక్టోబర్ 30 : ప్రతినిధి : మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎలాంటి గొడవలు, ఘర్షణలు లేదా అల్లర్లు సృష్టించి ప్రజా శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా సహించేది లేదని, అలాంటి వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ స్పష్టం చేశారు. ఎన్నికల సాకుతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడానికి ప్రయత్నించే తుంటరుల భవిష్యత్తు నాశనం కాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియలో హింసాత్మక ఘటనలకు పాల్పడే వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా, వారి నేరాల తీవ్రత ఆధారంగా రౌడీషీట్లు తెరుస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. పరిస్థితుల తీవ్రత మరియు చట్టపరమైన అర్హతలను సమీక్షించి, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పీడీ యాక్ట్ ప్రయోగించడానికి కూడా వెనుకాడబోమని కుండబద్దలు కొట్టారు. ఎన్నికల సమయంలో రాజకీయ విభేదాలను వ్యక్తిగత కక్షలుగా మార్చుకుని దాడులు చేయడం, ప్రత్యర్థులను బెదిరించడం, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడం లేదా పోలింగ్ ప్రక్రియకు ఆటంకం కలిగించడం వంటి చర్యలకు దిగితే ఎంతటివారినైనా ఉపేక్షించబోమని తెగేసి చెప్పారు. ఎన్నికల పర్వం ముగిసినప్పటికీ, ఈ నేరచరిత్ర జీవితాంతం వెంటాడుతుందని ఎస్పీ గుర్తుచేశారు. నమోదు చేసే కేసులు, తెరిచే రౌడీషీట్ల వల్ల భవిష్యత్తులో ఉద్యోగాలు, పాస్‌పోర్టులు పొందడంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని యువతకు, అల్లరి మూకలకు హితవు పలికారు. ప్రజాస్వామ్యాన్ని, చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజల స్వేచ్ఛాయుత ఓటు హక్కుకు ఎలాంటి భంగం కలగకుండా అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఎన్నికలలో ప్రజలందరూ ప్రశాంతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో పాల్గొనాలని ఎస్పీ జగదీష్ సూచించారు.

మున్సిపల్ ఎన్నికల వేళ కూటమికి భారీ షాక్

వైఎస్సార్‌సీపీలో చేరిన టిడిపి, బిజెపి కుటుంబాలు



ధర్మవరం (తెలుగు కలం) అక్టోబర్ 30 : శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో మున్సిపల్ ఎన్నికల వేడి తారాస్థాయికి చేరిన వేళ, అధికార కూటమి పార్టీలకు ఊహించని రాజకీయ ఎదురుదెబ్బ తగిలింది. పట్టణంలోని 39వ వార్డుకు చెందిన తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీలకు చెందిన సుమారు 25 కుటుంబాలు కూటమిని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఈ పరిణామం ధర్మవరం స్థానిక రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సమక్షంలో ఈ చేరికల కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. పార్టీ మారిన కుటుంబ సభ్యులకు కేతిరెడ్డి స్వయంగా వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి, సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, స్థానిక సమస్యల పరిష్కారంలో వైఫల్యం చెందడం వల్లే ప్రజలు, నాయకులు వైఎస్సార్‌సీపీ వైపు ఆకర్షితులవుతున్నారని ఈ సందర్భంగా కేతిరెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో 39వ వార్డులో ఒకేసారి 25 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకోవడంతో ప్రతిపక్ష క్యాంపుల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది. వైఎస్సార్‌సీపీ హయాంలో జరిగిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలే రాబోయే ఎన్నికల్లో తమను విజపథంలో నిలుపుతాయని పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కూటమి పార్టీల బలానికి గండి పడటంతో ధర్మవరం పట్టణ మున్సిపల్ పోరు మరింత ఆసక్తికరంగా మారింది.

ఇంటర్ పరీక్ష ఫీజుల పేరుతో

దోపిడీ అరికట్టాలి పిడిఎస్ యు హెచ్చరిక



హిందూపురం (తెలుగు కలం) అక్టోబర్ 30 : ప్రతినిధి : ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు పేరుతో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి అదనపు రుసుములను వసూలు చేయడాన్ని తక్షణమే అరికట్టాలని పిడిఎస్యు **(PDSU)** విద్యార్థి సంఘం శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు బాబావలి డిమాండ్ చేశారు. హిందూపురం పట్టణంలోని పలు ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలల్లో ప్రభుత్వం నిర్ణయించిన సాధారణ ఫీజుల కంటే అధిక మొత్తంలో డబ్బులు గుంజుతున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరి వీడి, నిబంధనలు ఉల్లంఘించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కార్పొరేట్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు, పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇంటర్మీడియట్ బోర్డు నిర్ణయించిన ఫీజు మాత్రమే వసూలు చేసేలా చూడాలని, లేకపోతే బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే కళాశాలల ఎదుట పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన విద్యాశాఖను హెచ్చరించారు.

మున్సిపాలిటీ ఎన్నికలు

పోలింగ్ సిబ్బంది 3వ దశ ర్యాండమైజేషన్ పూర్తి

అనంతపురం (తెలుగు కలం) అక్టోబర్ 30 :రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా అనంతపురం జిల్లాలో రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను నిష్పాక్షికంగా, సజావుగా నిర్వహించేందుకు అధికారు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం రాత్రి అనంతపురం కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ **(NIC)** హాలులో మున్సిపాలిటీ ఎన్నికలు--2026కు సంబంధించిన పోలింగ్ అధికారుల మూడో దశ **(3rd)** ర్యాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా ముగించారు. జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లలో విధులు నిర్వహించేందుకు రిజర్వ్ సిబ్బందితో కలిపి మొత్తం 4,960 మందిని కేటాయించారు. ఇందులో ప్రిసైడింగ్ అధికారులు, సహాయక ప్రిసైడింగ్ అధికారులు **(APO\T)** మరియు ఇతర పోలింగ్ అధికారులు **(OPO\T)** ఉన్నారు. అదేవిధంగా అనంతపురం కార్పొరేషన్ సహా జిల్లాలోని 5 మున్సిపాలిటీల పరిధిలో ఉన్న 111 సున్నితమైన మరియు అతి సున్నితమైన ప్రాంతాలను గుర్తించారు. ఈ ప్రాంతాలలో ఎన్నికల సరళిని నిశితంగా పరిశీలించేందుకు రిజర్వ్ సిబ్బందితో కలిపి మొత్తం 133 మంది మైక్రో అబ్జర్వర్లను 3వ ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేసి విధులు కేటాయించినట్లు అధికారులు వెల్లడించారు.

పోస్టల్ బ్యాలెట్ గడువు పెంచాలని రిటర్నింగ్ అధికారికి వినతి



పెద్దవడుగూరు (తెలుగు కలం) అక్టోబర్ 30 :ప్రతినిధి : మండల పరిధిలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ గడువును పెంచాలని ఎపిటియఫ్-1938 పెద్దవడుగూరు శాఖ ప్రతినిధులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటరమణ నాయక్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులు, ఉద్యోగులకు అక్టోబర్ 30 నుండి 31 వరకు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించినట్లు వారు తెలిపారు. అయితే రాబోయే మున్సిపల్ ఎన్నికల విధుల నేపథ్యంలో పలువురు ఉద్యోగులు ఓటు హక్కును సకాలంలో వినియోగించుకోవడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ఆర్వోకు వివరించారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పోస్టల్ బ్యాలెట్ సమయాన్ని నవంబర్ 3వ తేదీ వరకు పొడిగించాలని కోరారు. ?ఈ విజ్ఞప్తిపై స్పందించిన రిటర్నింగ్ అధికారి వెంకటరమణ నాయక్ సానుకూలంగా స్పందించారని యూనియన్ ప్రతినిధులు వెల్లడించారు. విధుల్లో ఉన్న ఉద్యోగులందరూ తమ ప్రజాస్వామ్య హక్కును సక్రమంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు రహంతుల్లా, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక

శనివారం 31 - 10 - 2026

టీడీపీ విజయమే లక్ష్యంగా విస్తృత ప్రచారం



యాడికి (తెలుగు కలం) అక్టోబర్ 30 : ఎంపిటిసి, జెడ్పీటీసీ విజయమే లక్ష్యంగా యాడికి మండల కేంద్రంలో,పరిధిలోని పిన్నెపల్లె,తిరునాంపల్లి గ్రామాలతో పాటు మండల వ్యాప్తంగా శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వ హించారు..ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వదిం చాలని ఓటర్లను కోరారు.ఈ ప్రచార కార్య క్రమంలో చవ్వా గోపాల్ రెడ్డి,మండల కన్వీనర్ దడయాల ఆది నారాయణ,సీనియర్ నాయకులు గొర్తి రుద్రమ నాయుడు,రవి కుమార్ రెడ్డి, ఎంపిటిసి అభ్యర్థి వెలిగండ్ల ఆది నారాయణ,నండ్యాల రంగస్వామి, రామాంజ నేయులు,చంద్ర శేఖర్ రెడ్డి, చలమా రెడ్డి, దేరంగుల నాగ శేఖర్,గండికోట లక్ష్మణ్, సుభాహన్, దాసరి చంద్ర,హాజీ పిరా,మహమ్మద్ రఫీక్,రమేష్, ఖాదర్ వలీ నాగిరెడ్డి, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు...

కూర్మాజీపేట,రామరాజుపల్లిలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం





యాడికి (తెలుగు కలం) అక్టోబర్ 30 : యాడికి మండల పరిధిలోని రాయలచెరువు ఎంపీటీసీ-2 అభ్యర్థి మంగళ సంజీవ రాయుడు, జెడ్పీటీసీ అభ్యర్థి మాదాల రామకృష్ణ శుక్రవారం కూర్మాజీపేట, రామరాజుపల్లి గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువురు అభ్యర్థులు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుసుకుని తమకు మద్దతు తెలపాలని కోరారు. ఎన్నికల్లో తమకు అవకాశం కల్పిస్తే గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులను కలిసి తమకు మద్దతు గా ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ఎన్నికల ప్రచారంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి నాగేష్,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రంలో ఆర్డీటీ విద్యార్థులకు

ఏపీ కేంద్రీయ విశ్వవిద్యాలయం అవగాహన కార్యక్రమం



బుక్కరాయసముద్రం (తెలుగు కలం) అక్టోబర్ 30 : ప్రతినిధి : బుక్కరాయసముద్రంలోని రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) పాఠశాల విద్యార్థుల కోసం ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం మనోవిజ్ఞాన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరీక్షల సమయంలో ఎదురయ్యే ఆందోళనను అధిగమించడం, ఒత్తిడి నియంత్రణ, చదువుపై ఏకాగ్రతను పెంచుకోవడం మరియు సమ్మిళిత విద్య ప్రాముఖ్యత తదితర అంశాలపై విశదీకరించారు. కేవలం ఉపన్యాసాలకే పరిమితం కాకుండా, వివిధ రకాల ఆటలు మరియు వినోదాత్మక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూనే ఎంతో ఉపయోగకరమైన విషయాలను సులభంగా అర్థమయ్యేలా వివరించారు. ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వీసీ ఇన్‌ఛార్జ్ శీలారెడ్డి, రిజిస్ట్రార్ ఎస్బీ కివాడే మార్గదర్శకత్వం మరియు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. విద్యార్థులలో మానసిక స్థైర్యాన్ని నింపడానికి చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

అనంతపురంలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పి. జగదీశ్



అనంతపురం (తెలుగు కలం) అక్టోబర్ 30 : ప్రతినిధి : రాబోయే ఎన్నికల నేపథ్యంలో అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీశ్ శుక్రవారం క్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. నగరంలోని టూ టౌన్, ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఐదు కీలక పోలింగ్ కేంద్రాలను ఆయన నేరుగా సందర్శించి అక్కడి ఏర్పాట్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ?ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిఘా వ్యవస్థ, పోలీసు బందోబస్తు మరియు ఇతర భద్రతా చర్యలను ఎస్పీ పరిశీలించారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పూర్తి స్వేచ్ఛాయుతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. విధుల పట్ల సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో అవగాహన సదస్సు



అనంతపురం (తెలుగు కలం) అక్టోబర్ 30 : ప్రతినిధి : శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం **(SKU)** పరిధిలోని ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపల్ డాక్టర్ సోమశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. భూమిని, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్న విషయాన్ని ఆయన నొక్కిచెప్పారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణ వ్యవస్థకు తీవ్ర ముప్పుగా పరిణమిస్తున్నాయని, అందువల్ల సమాజంలో ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి చెప్పి, పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. నేటి యువత మరియు విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని సమాజంలో మార్పుకు శ్రీకారం చుట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ సర్వీస్ స్కీమ్ **(NSS)** ప్రోగ్రాం ఆఫీసర్లు అర్చన, జ్యోత్స్న పాల్గొని, పర్యావరణ పరిరక్షణకు చేపట్టాల్సిన కార్యకలాపాలపై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

కేజీబీవీ విద్యార్థులకు దోమతెరల పంపిణీ

యాడికి అక్టోబర్ 30 (తెలుగు కలం) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లా మలేరియా అధికారి మనోజ్ ఆదేశాల మేరకు శుక్రవారం యాడికి మండల పరిధిలోని వేములపాడు కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు రాయలచెరువు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు దేవరాజన్, అప్పయ్య ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు పాఠశాల ప్రిన్సిపాల్ ద్వారా హాస్టల్ విద్యార్థులకు దోమతెరలను అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ దోమతెరలను తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. దోమతెరల వినియోగం ద్వారా దోమకాటును నివారించి డెంగీ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల బారిన పడకుండా రక్షణ పొందవచ్చని వివరించారు. పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

విజయవాడలో ఉన్నత స్థాయి సమీక్ష స్థానిక సంస్థల ఎన్నికల పకడ్బందీ నిర్వహణకు అధికారుల సమన్వయం తప్పనిసరి



విజయవాడ తెలుగుకలం అక్టోబర్ 30 : రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తిగా ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా మరియు పారదర్శక వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల పరిశీలకులు, పోలీసు అధికారులు అత్యంత సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. విజయవాడలోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి సీడీఎంఏ డాక్టర్ పి. సంపత్ కుమార్, రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి డాక్టర్ ఏ. మల్లిఖార్జున, ఐజీ బి. రాజకుమారితో కలిసి ఆయన జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లు, డీఐజీలతో ఒక ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణ, రాజకీయ పార్టీల నుంచి వస్తున్న ఫిర్యాదులు, తదుపరి విడత ఎన్నికల సన్నద్ధత, పోలింగ్ మరియు కౌంటింగ్ ఏర్పాట్లపై విస్తృతంగా సమీక్షించారు. ఎన్నికల ప్రారంభ దశలో కొన్ని జిల్లాల్లో చోటుచేసుకున్న ఘటనలపై అందిన ఫిర్యాదులపై కమిషనర్ తీవ్రంగా స్పందించారు. నామినేషన్ల దాఖలకు అడ్డుతగలడం, అభ్యర్థులు పోటీ చేయకుండా భయపెట్టడం, ఎన్నికల సిబ్బందిపై ఒత్తిడి తదితర అంశాలపై అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత డీజీపీ, కలెక్టర్లు, ఎస్పీలకు పంపి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాత ధోరణి అత్యంత కీలకమని పేర్కొంటూ, న్యాయం జరగడమే కాకుండా అది ప్రజలకు స్పష్టంగా కనిపించేలా అధికారులు వ్యవహరించాలని హితవు ప. అవకతవకలపై ఫిర్యాదులు అందిన క్షణం నుంచే వేగంగా స్పందించి నిష్పక్షపాత విచారణ చేపట్టాలని, హింసాత్మక ఘటనలను ముందస్తుగా పూర్తిగా నివారించడమే అధికారుల ప్రధాన బాధ్యతని గుర్తుచేశారు. తుఫాను ప్రభావిత జిల్లాల్లోనూ అధికారులు చూపుతున్న ఎన్నికల సన్నద్ధతను ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి డాక్టర్ ఏ. మల్లిఖార్జున మాట్లాడుతూ, సున్నిత, అత్యంత సున్నిత మరియు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక భద్రతా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. సెన్సిటివ్ కేంద్రాలలో ఓటర్ల గోప్యతకు ఎట్టిపరిస్థితుల్లోనూ భంగం కలగకుండా, ప్రత్యేకించి ఓటింగ్ కంపార్ట్‌మెంట్‌కు ఎదురుగా కాకుండా తగిన ప్రదేశాలలో సీసీటీవీ కెమెరాలను అమర్చాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద స్టాటిక్ పోలీసు బృందాలతో పాటు మొబైల్ బృందాలను కూడా ఏర్పాటు చేయాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ఒక్క బ్యాలెట్ పేపర్ కూడా గల్లంతు కాకుండా రిసెప్షన్ కేంద్రాల నుంచి స్ట్రాంగ్ రూమ్‌ల వరకు ప్రతి దశలోనూ వీడియో గ్రాఫీ, సీసీటీవీ పర్యవేక్షణ, రిజిస్టర్ల నిర్వహణ నిబంధనల ప్రకారం కచ్చితంగా ఉండాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌ల సమీపంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి, అభ్యర్థులు పరిశీలించేందుకు తగిన వసతులు కల్పించాలని సూచించారు. పోలింగ్‌కు ముందు వచ్చే 48 గంటల నిశ్శబ్ద కాలంలో మద్యం విక్రయాల నిషేధం, ప్రచార ఆంక్షలను కఠినంగా అమలు చేయాలని, గెస్ట్ హౌస్‌లు మరియు హోటళ్లలో తనిఖీలు చేపట్టాలని కార్యదర్శి ఆదేశించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లతో ప్రారంభించి, రాత్రి 8 గంటలలోపు పూర్తి చేసి ఫలితాలు ప్రకటించేలా అవసరమైన అన్ని కౌంటింగ్ టేబుళ్లు, అదనపు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ సామగ్రి కొరత లేకుండా ఇండెలిబుల్ ఇంక్, స్పష్టిక్ స్టాంపులను ముందే రిజర్వ్‌లో ఉంచుకోవాలని, పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్ అధికారి అనుమతి లేకుండా ఎవరూ ప్రవేశించరాదని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణపై ఐజీ బి. రాజకుమారి దిశానిర్దేశం చేస్తూ, సమస్యాత్మక ప్రాంతాల్లో వీడియోగ్రఫీ, డ్రోన్ కెమెరాలు మరియు బాడీ వోర్న్ కెమెరాలను విస్తృతంగా ఉపయోగించి ప్రతి కదలికను రికార్డు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. బ్యాలెట్ బాక్సుల తరలింపు ప్రక్రియలో ఎక్కడా అనధికారిక విరామాలు ఉండకూడదని, నిర్దిష్ట మార్గంలోనే పటిష్ట భద్రత మధ్య తరలించాలని స్పష్టం చేశారు. ఎస్పీలు, డీఎస్పీల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్సెస్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సెస్‌ను వ్యూహాత్మకంగా మోహరించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో గుంపులు గుమికూడకుండా కట్టడి చేయాలని, పోలింగ్ ముగింపునకు ముందు వచ్చే చివరి గంట అత్యంత కీలకమైనందున ప్రాక్సీ ఓటింగ్ వంటి అక్రమాలను అరికట్టడానికి సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని హెచ్చరించారు. అత్యవసర సహాయం కోరే కాల్స్‌కు వెంటనే స్పందించడానికి రిజర్వ్ క్యూ టీమ్‌లను సిద్ధంగా ఉంచాలని ఐజీ సూచించారు.

కృష్ణ-గోదావరి బేసిన్ వివాదంపై సుప్రీం కీలక నిర్ణయం

మధ్యవర్తిగా జస్టిస్ రంజనా ప్రకాశ్ నియామకం

కేజీ బేసిన్ గ్యాస్ వివాదంలో రిలయన్స్ ఇండస్ట్రీస్, దాని కన్సార్టియం భాగస్వాములకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య సయోధ్య కుదిర్చేందుకు సుప్రీంకోర్టు ఓ మధ్యవర్తిని నియమించింది.



కృష్ణా- గోదావరి (కేజీ) బేసిన్ గ్యాస్ వివాదానికి సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇతరుల మధ్య ఉన్న కేజీ బేసిన్ గ్యాస్ తరలింపు వివాదానికి సంబంధించి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్‌ను ఏకైక మధ్యవర్తిగా నియమించింది. ఈ మధ్యవర్తిత్వానికి అన్ని పక్షాలు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చాయని వెల్లడించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, ఇతర న్యాయమూర్తులు జస్టిస్ జోయ్?మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎమ్. పంచోలిలతో కూడిన సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఈ నియామకాన్ని ప్రకటించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్?మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలీలతో కూడిన ధర్మాసనం ముందుకు కేజీ బేసిన్ గ్యాస్ తరలింపు కేసు విచారణకు వచ్చింది. ఈ వివాదానికి సంబంధించి అన్ని పక్షాలు ఒక ఆచరణాత్మక పరిష్కారాన్ని కనుగొనలేకపోయాయన్న సమాచారం ధర్మాసనం దృష్టికి చేరింది. ఈ కేసులో రిలయన్స్ ఇండస్ట్రీస్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదనలు వినిపించారు. 'ఈ వివాదాన్ని కోర్టు వెలుపల పరిష్కరించుకోగలమేమో చూద్దాం. ఈ కేసులో మీరు (సుప్రీంకోర్టునుద్దేశించి) ఎవరిని మధ్యవర్తిగా నియమించాలనుకుంటే వారిని నియమించండి' అని సిబల్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ధర్మాసనం స్పందించింది. కేజీ బేసిన్ వివాదానికి సంబంధించి మధ్యవర్తిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ పేరును ప్రతిపాదించింది. ఆమెకు ఉన్న కమర్షియల్ లిటిగేషన్ బ్యాక్‌గ్రౌండ్, పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకుని ఇరు పక్షాలు పరిష్కారం కోసం ప్రయత్నించాలని పిలుపునిచ్చింది. అలాగే ఇరుపక్షాలు సూచించిన ఇద్దరు నిపుణుల సహాయాన్ని తీసుకోవాలని మధ్యవర్తిని కోరతామని పేర్కొంది.

'వివాద పరిష్కారంలో మధ్యవర్తికి పూర్తిగా సహకరిస్తాం'

మరోవైపు, కేజీ బేసిన్ వివాదంలో కేంద్ర ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. తాము మధ్యవర్తికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇరు పక్షాలు మధ్యవర్తి ముందు తమ ప్రజెంటేషన్ ఇవ్వొచ్చని అన్నారు. మధ్యవర్తి ముందు పక్షాలు తమ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు వీలుగా కొంత సమయం కేటాయించాలని ధర్మాసనాన్ని కోరారు. ఈ క్రమంలో ఇరు పక్షాలు కూడా ఒక సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ (విషయ నిపుణుడు) లేదా డొమైన్ ఎక్స్‌పర్ట్ పేరును సుప్రీంకోర్టుకు అందించడానికి అంగీకరించాయి. తాను ఒక నిపుణుడి పేరును సూచిస్తానని కేంద్రం తరఫున వాదిస్తున్న అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి చెప్పగా, తాము ఒక పేరును అందిస్తామని రిలయన్స్ తరఫున వాదనలు జరుపుతున్న కపిల్ సిబల్ కోర్టుకు తెలియజేశారు.

ఆ విషయం మా దృష్టికి వచ్చింది : సుప్రీంకోర్టు

"కృష్ణా- గోదావరి బేసిన్ వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకునేందుకు ఇరు పక్షాలు గతంలో పలు మార్లు ప్రయత్నించినప్పటికీ, ఒక అంగీకారానికి రాలేకపోయాయని మాకు సమాచారం అందింది. ఈ వివాదంలో మధ్యవర్తిగా వ్యవహరించాలని మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్‌ను కోరుతున్నాం. మధ్యవర్తికి పూర్తి సహకారం అందిస్తామని ఇరు పక్షాలు హామీ ఇచ్చాయి. ఈ రోజు లేదా రేపు ఇరు పక్షాలు జస్టిస్ దేశాయ్‌ను సంప్రదించొచ్చు. ఈ మధ్యవర్తిత్వ ప్రక్రియకు తాము ఎలాంటి కాలపరిమితిని విధించట్లేదు. నాలుగు వారాల తర్వాత కోర్టు మధ్యవర్తిత్వ పురోగతిని సమీక్షిస్తుంది" అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేజీ బేసిన్ గ్యాస్ తరలింపు వివాదంలో మధ్యవర్తిత్వం కోసం కేంద్రానికి లేఖ రాస్తామని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మే 20న సుప్రీంకోర్టుకు తెలిపింది. మధ్యవర్తిత్వ ఫలితం వెలువడే వరకు ఈ కేసు విచారణ నిలిపివేయాలని కోరింది. అయితే కేంద్రం తరఫున హాజరైన అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి కేసు విచారణ కొనసాగించాలని దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. ఈలోగా ఏమైనా సమాచారం ఉంటే కోర్టుకు తెలియజేస్తామని అన్నారు. ఈ నేపథ్యంలో కేజీ బేసిన్ గ్యాస్ తరలింపు కేసు విచారణను నిలిపివేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. తాజాగా ఈ వివాదానికి సంబంధించిన

కోన ఉప్పలపాడులో ఫ్రైడే డ్రై డే



యాడికి అక్టోబర్ 30 తెలుగుకలం : ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు యాడికి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పరమేశ్వర్,సాయి సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కోన ఉప్పలపాడు గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు ఇంటింటికీ వెళ్లి జ్వరాల సర్వేతో పాటు దోమల నివారణ చర్యలను పరిశీలించారు. ప్రతి శు క్రవారం నీటి తొట్లను శుభ్రం చేసి గంటపాటు ఆరబెట్టాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఏఎఫ్ రాజామణి, ఆశా కార్యకర్త ఎస్తేర్ రాణి పాల్గొన్నారు.

అగాపే ఆశ్రమంలో అన్నదానం



యాడికి అక్టోబర్ 30 (తెలుగు కలం) : యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో గండికోట హనీష్ కుమార్ మొదటి పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులు అన్నదానం చేసినట్లు ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి, వృద్ధులకు, నిరాశ్రయులకు భోజనం వడ్డించారన్నారు. ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ చిన్నారిని ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

అంకాలమ్మ వీధిలో వెలిగండ్ల ఆదినారాయణ ప్రచారం

యాడికి, (తెలుగు కలం) అక్టోబర్ 30 : ఎంపీటీసీ 2 అభ్యర్థి వెలిగండ్ల ఆదినారాయణ యాడికి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ ఆధ్వర్యంలో యాడికి మండల కేంద్రంలోని అంకాలమ్మ వీధిలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వదిం చాలని ఓటర్లను కోరారు.ఈ ప్రచార కార్య క్రమంలో సీనియర్ నాయకులు గొర్తి రుద్రమ నాయుడు, ఎంపిటిసి ఆదినారాయణ,నండ్యాల రంగస్వామి,రామాంజ నేయులు, సుభాహన్, దాసరి చంద్ర,హాజీ పిరా,మహమ్మద్ రఫీక్,తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు...

అనంతపురం జిల్లా గుత్తిలో

మున్సిపల్ ఎన్నికల వేళ ముమ్మర తనిఖీలు





గుత్తి (తెలుగు కలం) అక్టోబర్ 30 :ప్రతినిధి : అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్‌ను పురస్కరించుకుని పట్టణంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. గుత్తి సీఐ ఆధ్వర్యంలో స్థానిక పోలీసు సిబ్బందితో కలిసి శుక్రవారం రాత్రి పట్టణ వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్ర తలను కాపాడేం దుకు ముందుజాగ్రత్త చర్యగా ఈ తనిఖీలు సాగాయి. పట్టణ పరిధిలోని అన్ని లాడ్జీలు, హోటళ్లు మరియు బయటి ప్రాంతాల నుంచి వచ్చే వ్యక్తులు బస చేయడానికి అవకాశం ఉన్న ఫంక్షన్ హాళ్లను సీఐ మరియు పోలీసు బృందం క్షుణ్ణంగా తనిఖీ చేశారు. లాడ్జీలలోని రికార్డులను, బస చేసిన ప్రయాణికుల వివరాలను నిశితంగా పరిశీలించారు. అనుమానితులెవరైనా తిరుగుతున్నారా లేదా బయటి వ్యక్తులు అక్రమంగా బస చేశారా అనే కోణంలో సుదీర్ఘంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా జరగడమే లక్ష్యంగా పోలీస్ శాఖ నిరంతరం నిఘా ఉంచుతుందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

మామిడి ఆకులతో ఇంటి చిట్కాలు
ఎన్ని వ్యాధులను తగ్గించుకోవచ్చో తెలుసా



వేసవి కాలంలో మనకు మామిడి పండ్లు లభిస్తాయి. సీజనల్ ఫ్రూట్ అయిన ఈ పండ్లను వేసవి కాలంలో తింటే అనేక లాభాలను పొందవచ్చు. మామిడి పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవన్నీ మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మామిడి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అజీర్తి, అసిడిటీ, మలబద్దకం ఉన్నవారు మామిడి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. మామిడి పండ్లలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. అయితే కేవలం పండ్లే కాదు, మామిడి ఆకులు కూడా మనకు ఎన్నో లాభాలను అందిస్తాయి. ఆయుర్వేద ప్రకారం ఈ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి అనేక వ్యాధులను నయం చేసేందుకు దోహద పడతాయి.

షుగర్ పూర్తిగా మాయం..

డయాబెటిస్ ఉన్నవారికి మామిడి ఆకులను ఒక వరంగా చెప్పవచ్చు. 10 నుంచి 15 మామిడి ఆకులను తీసుకుని బాగా కడిగి ఒక పాత్రలోని నీటిలో వాటిని వేసి ఆ నీళ్లను బాగా మరిగించాలి. అనంతరం ఆ నీళ్లను చల్లార్చి రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఉదయం ఆ నీటిని వడకట్టి పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాలి. ఇలా రోజూ చేస్తుంటే కొద్ది రోజుల్లోనే ఫలితం కనిపిస్తుంది. షుగర్ లెవల్స్ పూర్తిగా అదుపులోకి వస్తాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. అయితే ఇలా నీళ్లను తయారు చేసే సదుపాయం లేని వారు మామిడి ఆకులను నీడలో ఎండబెట్టి పొడిగా చేసి దాన్ని నిల్వ చేసుకోవాలి. ఈ పొడిని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి ఉదయం పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాలి. షుగర్ మరీ ఎక్కువగా ఉన్నవారు రాత్రి పూట భోజనానికి ముందు కూడా ఈ నీళ్లను తాగాలి. ఇలా చేస్తున్నా కూడా షుగర్ అదుపులోకి వస్తుంది.

చర్మ సమస్యలకు..

మామిడి ఆకులను కొన్ని తీసుకుని నీడలో ఎండబెట్టాలి. ఆ ఆకులను పొడిగా చేయాలి. అనంతరం ఆ పొడిని పెనంపై వేయించి బూడిదలా మార్చాలి. అందులో కాస్త కొబ్బరినూనె కలిపి మెత్తని పేస్ట్‌లా మార్చాలి. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే మొటిమలు తగ్గిపోతాయి. దీన్ని రాత్రి పూట మొటిమలపై రాసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. దీంతో మొటిమలు తగ్గుతాయి. ఈ మిశ్రమం గాయాలు, పుండ్లు మానేందుకు కూడా పనిచేస్తుంది. మామిడి ఆకులను నీటితో కలిపి మెత్తగా నూరి పేస్ట్‌లా చేయాలి. అందులో కాస్త పెరుగు కలిపి ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి రాయాలి. 15-20 నిమిషాలు ఆగిన తరువాత గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుంటే ముఖంపై ఉండే డల్ నెస్ తగ్గుతుంది. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖం అందంగా కనిపిస్తుంది.

జుట్టు పెరిగేందుకు..

మామిడి ఆకులను నీటితో కలిపి మెత్తగా నూరి పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమంలో కాస్త ఆలివ్ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని హెయిర్ ప్యాక్‌లా జుట్టుకు బాగా రాయాలి. 20 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. తరచూ ఈ హెయిర్ ప్యాక్‌ను ఉపయోగిస్తుంటే శిరోజాలు కాంతివంతంగా మారి మెరుస్తాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. చుండ్రు తగ్గిపోతుంది. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను మీరు స్నానం చేసే నీటిలో కలిపి ఆ నీటితో స్నానం చేయండి. దీంతో చర్మంపై ఉండే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా దురద నుంచి ఉపశమనం లభిస్తుంది. మామిడి ఆకులను నీటితో కలిపి నూరి మెత్తని పేస్ట్‌లా చేసి అందులో కాస్త కొబ్బరినూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి.

ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..

మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీటిలో కాస్త తేనె కలిపి తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభించి రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. మామిడి ఆకుల నుంచి రసం తీసి దాన్ని కొద్దిగా వేడి చేయాలి. ఆ రసాన్ని ఒకటి లేదా రెండు చుక్కల చొప్పున చెవిలో వేయాలి. దీంతో చెవి నొప్పి, చెవి ఇన్ఫెక్షన్ తగ్గుతాయి. మామిడి ఆకులను కాల్చగా వచ్చే పొగను పీలుస్తుంటే వెక్కిళ్లు తగ్గిపోతాయి. గొంతులో గరగర, మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఒక కప్పు మోతాదులో రోజూ తాగుతుంటే బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ మిశ్రమం ఎంతో మేలు చేస్తుంది. ఇలా మామిడి ఆకులతో అనేక చిట్కాలను పాటించి అనేక వ్యాధులను తగ్గించుకోవచ్చు. అయితే అలర్జీలు ఉన్నవారు మామిడి ఆకులను ఉపయోగించకూడదు.

గుండె జబ్బులు రావొద్దంటే ఇవి తినాల్సిందే..!
ఇంకా ఎన్ని లాభాలో తెలుసా..?



పిస్తాపప్పులు అనేక పోషకాలను అందించే అద్భుత ఆహారం. వీటి ద్వారా శరీరానికి ఆరోగ్యం, కంటి ఆరోగ్యం, హృదయ ఆరోగ్యం, మెదడు ఆరోగ్యం పెరుగుతాయి. విటమిన్ 6, యాంటీ ఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు వంటి పోషకాలు ఇందులో అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడంలో సహాయపడతాయి, అనేక రుగ్మతల నుండి రక్షిస్తాయి. పిస్తాపప్పులలో విటమిన్లు, ఖనిజాలు, ఇతర అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయి. పిస్తాపప్పులలో ఉండే విటమిన్ 6 రక్తంలో హిమోగ్లోబిన్ పెరగడానికి సహాయపడుతుంది. హిమోగ్లోబిన్ పెరిగితే శరీర కణాలకు ఆక్సిజన్ సమృద్ధిగా అందుతుంది. ఆక్సిజన్ సరిపడా అందడం వల్ల శరీరంలోని అన్ని అవయవాలు సక్రమంగా పనిచేస్తాయి. రోగనిరోధక శక్తి బలపడటానికి పిస్తాపప్పులు సహకరిస్తాయి. దీని వల్ల చిన్న చిన్న వైరల్ వ్యాధుల నుంచి శరీరం రక్షించబడుతుంది. ఒక అమెరికన్ విశ్వవిద్యాలయం. చేసిన అధ్యయనం ప్రకారం పిస్తాపప్పులు కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తేలింది. పిస్తాపప్పులలో లుటిన్, జియాక్సంతిన్ అనే సూక్ష్మపోషకాలు ఉంటాయి. గుడ్లలో కేవలం లుటిన్ మాత్రమే ఉంటుంది. కానీ పిస్తాపప్పులలో రెండు సూక్ష్మపోషకాలు కలిసి పనిచేస్తాయి. ఇవి కంటి రెటీనా ఆరోగ్యాన్ని కాపాడటంలో ముఖ్యమైనవి. కంటి చూపు మందగించకుండా చూసుకోవాలంటే పిస్తాపప్పులు సహాయపడతాయి. వయస్సు పెరుగుతున్నప్పుడు వచ్చే మాక్యులర్ డిజనరేషన్ వంటి కంటి సమస్యలు తగ్గడానికి ఇది సహకరిస్తుంది. పిస్తాపప్పులలో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇవి హృదయ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మంచి కొవ్వులు అయిన మోనో, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. దీని వల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. అదనంగా శరీరంలోని శక్తి స్థాయిని పెంచటానికి కూడా ఇవి ఉపయోగకరంగా ఉంటాయి. ఆరోగ్యవంతమైన జీవనవిధానాన్ని అలవర్చుకోవాలంటే పిస్తాపప్పులు ఖచ్చితంగా తినాలి. వృద్ధాప్యంలో దృష్టి మందగించడాన్ని చాలా మంది ఎదుర్కొంటారు. ఈ సమస్యను తగ్గించడంలో పిస్తాపప్పులు సహాయపడతాయి. 57 గ్రాముల పిస్తాపప్పులను 12 వారాల పాటు నిరంతరం తినడం వల్ల రెటీనా ఆరోగ్యం మెరుగుపడుతుందని పరిశోధనలు వెల్లడించాయి. రెటీనా బలంగా ఉంటే కంటి చూపు క్రమంగా మెరుగవుతుంది. దీని వల్ల వృద్ధులు తమ దైనందిన జీవితంలో తక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటారు. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే పిస్తాపప్పులను ఆహారంలో చేర్చడం మంచిది. పిస్తాపప్పులలో ఉండే మరికొన్ని పోషకాలు మెదడుకు మేలు చేస్తాయి. జ్ఞాపకశక్తి సంబంధిత సమస్యలు తగ్గించడంలో పిస్తాపప్పులు ఉపయోగపడతాయి. మతిమరుపు, అల్జీమర్ వంటి వ్యాధుల బారిన పడకుండా ఉండటానికి ఇవి సహాయపడతాయి. మెదడు ఉత్తమంగా పనిచేయడానికి అవసరమైన పోషకాలను పిస్తాపప్పులు అందిస్తాయి. రోజూ కొంతమేర పిస్తాపప్పులను తీసుకోవడం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. విద్యార్థులు, వృద్ధులు సమానంగా దీని ప్రయోజనాలను పొందగలుగుతారు.

మీలో ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా

ఫ్యాటీ లివర్ సమస్యను ఎలా గుర్తించాలో తెలియజేస్తున్న నిపుణులు!



ఫ్యాటీ లివర్ సమస్య మద్యం తాగేవారికి మాత్రమే వస్తుందని చాలామంది అనుకుంటారు. కానీ, ఆల్కహాల్ తీసుకోని వారికి కూడా ఈ సమస్య వచ్చే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. శరీరంలో రక్తాన్ని శుద్ధి చేయడం, వ్యర్థాలను బయటకు పంపడం, ఆహారాన్ని శక్తిగా మార్చడం వంటి పనులను చేసే లివర్‌కు, ఈ వ్యాధి వస్తే చాలా ఇబ్బందులు ఎదురవుతాయని చెబుతున్నారు. ఈ క్రమంలో ఫ్యాటీ లివర్ వ్యాధిని సూచించే హెచ్చరిక సంకేతాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం!ప్రస్తుతం నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అనేది చాలా సాధారణ సమస్యగా మారింది. మద్యం తీసుకొని వారిలో కూడా కాలేయంలో అదనపు కొవ్వు పేరుకుపోవడాన్ని పిలుస్తారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. ఈ సమస్యను ముందుగానే గుర్తించడం చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు. ఎందుకంటే, ఇది మొదట్లో ఎలాంటి లక్షణాలు లేకుండా నెమ్మదిగా అభివృద్ధి చెందుతుందని హెచ్చరిస్తున్నారు. కానీ, చికిత్స తీసుకోకపోతే, ఇది కాలేయ సిర్రోసిస్‌కు దారితీస్తుందని పేర్కొంటున్నారు.సాధారణంగా, నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అనేది కొన్ని లేదా అసలు లక్షణాలే లేని నిశ్శబ్ద వ్యాధి. ఊబకాయం, మెటబాలిక్ సిండ్రోమ్, టైప్ 2 డయాబెటిస్‌తో సహా కొన్ని ఆరోగ్య పరిస్థితులు, వ్యాధులు ఉన్నవారికి చీకాకు వచ్చే అవకాశం ఉందని తెలిపింది.నిరంతర అలసట : తీవ్రమైన అలసట లేదా బలహీనత అనేది ఫ్యాటీ లివర్ వ్యాధి. తగినంత విశ్రాంతి తీసుకున్నప్పటికీ అలసట తగ్గదంటున్నారు. కాలేయం విషతుల్యాలను తొలగించడం, శక్తిని ఉత్పత్తి చేయడం వంటివి సక్రమంగా నిర్వహించలేకపోవడం వల్ల అలసటగా అనిపిస్తుందని పేర్కొంటున్నారు. ఈ క్రమంలో మీకు ఎలాంటి కారణం లేకుండా నిరంతరం నీరసం అనిపిస్తుంటే ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

పొత్తికడుపులో నొప్పిగా : పొత్తికడుపు కుడివైపు పైభాగంలో నొప్పి లేదా అసౌకర్యం కలగడం కూడా చీకాకు హెచ్చరిక సంకేతమంటున్నారు నిపుణులు. కాలేయం సరిగ్గా ఇక్కడే ఉంటుంది కాబట్టి, అక్కడ మొద్దుబారినట్లు లేదా భారంగా అనిపిస్తుందని చెబుతున్నారు. దీనిని చాలామంది జీర్ణక్రియ సమస్యలు లేదా కండరాల నొప్పిగా భావిస్తారట. ఈ క్రమంలో కాలేయంలో పేరుకుపోయిన కొవ్వు వల్ల వాపు వచ్చి, కణజాలం దెబ్బతినడం కారణంగా ఈ నొప్పి వస్తుందని పేర్కొంటున్నారు.

కారణం లేకుండా బరువు తగ్గడం : వ్యాయామం లేదా డైటింగ్ చేయకుండానే బరువు తగ్గడం ఆందోళకరమైన విషయం. ఈ క్రమంలో కాలేయం దెబ్బతినడం వల్ల శరీరంలోని జీవక్రియ, ఆకలి మందగించడం దీనికి ప్రధాన కారణమంటున్నారు నిపుణులు. అలసట లేదా కడుపు నొప్పితో వల్ల బరువు తగ్గుతుంటే, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ని సంప్రదించడం చాలా అవసరమని చెబుతున్నారు.

పెరిగిన లివర్ ఎంజైములు : నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలూ కనిపించవని నిపుణులు చెబుతున్నారు. అయితే, కొన్ని నిర్దిష్ట రక్త పరీక్షల ద్వారా కాలేయ ఎంజైమ్స్ పెరిగినట్లు గుర్తించవచ్చని అంటున్నారు. కాలేయంలో వాపు లేదా కణజాలం దెబ్బతినడం వల్ల వీటి స్థాయిలు పెరుగుతాయని తెలియజేస్తున్నారు.

సిర్రోసిస్ : ఉన్నవారిలో 7 నుంచి 30 శాతం మంది కాలేయంలో వాపు కలిగి ఉంటారని, దీనివల్ల కాలేయం దెబ్బతింటుందని ఎవనశ్రీఅవజూశ్రీబం పేర్కొంది. అయితే, తీవ్రమైన లేదా దీర్ఘకాలిక నష్టం సాధారణ కాలేయ ఫైబ్రోసిస్‌కు దారితీస్తుందని తెలిపింది. ఫలితంగా సిర్రోసిస్ ఏర్పడుతుందని, దీని వల్ల కాలేయం సరిగ్గా పనిచేయడం ఆగిపోతుందని చెబుతుంది. ఫైబ్రోసిస్ కాలేయాన్ని ఎక్కువగా ప్రభావితం చేసే కొద్దీ అలసట, బలహీనత, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, వికారం, వాపు (ఎడెమా), చర్మం, కామెర్లు లాంటి లక్షణాలు కనిపిస్తాయని పేర్కొంది. ఈ కమంలో ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ సమస్యను సకాలంలో చికిత్స తీసుకోకపోతే, ఇది ప్రాణాంతకమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

పరిధి దాటని తెలుగు కవిత



నేటి తెలుగు కవిత్వాన్ని ఐదారు దశాబ్దాల కిందటి కవిత్వంతో పోల్చి చూస్తే, అందులో చెప్పుకోదగిన పరిణతి ఏర్పడిందన్నది వాస్తవమే. అయితే, దానికి కారణం చాలావరకు కాలానుగతమైనదే అని చెప్పాలి. సంప్రదాయ రచనారీతి నుంచి పక్కకు తొలగి, అభివ్యక్తి విధానంలో కొత్తదనం, ఔన్నత్యం సాధించడమన్నది ఇతర భారతీయ భాషల్లో ఎలా జరిగిందో తెలుగులో కూడా అలానే జరిగింది. అయినా ఇది సంతోషించదగిన విషయమే. కానీ, తెలుగు కవిత్వంలో వస్తువైవిధ్యం, శిల్పవైవిధ్యం పెరగాలి. ఈ రెండు వైవిధ్యాలు ఇప్పుడు లేవా? అని ప్రశ్నిస్తే ఎందుకు లేవు, ఉన్నాయి. కానీ, అవి ఒక పరిమితికి లోబడి వృత్తపరిధిని దాటలేకపోతున్నాయి, అన్నది సమాధానం. ఇతర భాషల్లోని కవిత్వంలో చోటుచేసుకుంటున్న వస్తుశిల్పాల్లోని వైవిధ్యాన్ని పరిశీలిస్తే తప్ప ఈ సత్యాన్ని గ్రహించలేం. ఆంగ్లకవిత్వాన్ని, బెంగాలీ, అస్సామీ, ఒడియా, పంజాబీ, కన్నడం, త మిళం, మలయాళం లాంటి భారతీయ భాషల కవిత్వ ఆంగ్లానువాదాలనూ ఉన్నత స్థాయి పత్రికల్లో చదవడం ద్వారా ఈ ఉటంకింపు లోని సత్యాన్ని రూఢి చేసుకోవచ్చు. ఆ పత్రికల్లో తెలుగు కవితల ఆంగ్లానువాదాలు అత్యంత అరుదుగా అచ్చవుతాయి. కాబట్టి జాతీయ, అంతర్జాతీయ స్థాయి కవిత్వాన్ని చదవడమే కాకుండా దాన్ని జాగ్రత్తగా పరిశీలించాలన్న మాట. లేకపోతే ఆ భాషల కవిత్వంలోని కొత్త ధోరణులు మనకు పరిచయం కావు. వాటిని చదివితే తప్ప, కవిత్వాన్ని ఇట్లా కూడా రాయొచ్చా అని విస్తుపోయే అవకాశం ఎక్కడినుంచి వస్తుంది!? ఏదైతే మన మస్తిష్కానికి తెలియదో, దాన్ని మన కళ్లు దర్శించలేవు అన్నాడొక మహానుభావుడు. కొత్త రీతులతో పరిచయం మనం కూడా కొత్తపుంతలు తొక్కేలా చేసి, ప్రయోజనాన్ని చేకూర్చుతుంది. 'పద్ధతులను/ధోరణులను' అనుసరిస్తూ రాసినంత మాత్రాన ఎవరి రచనలైనా కాపీ రచనలు అయిపోవు. తెలుగు కవిత్వపు స్థాయి ఇతర భాషల్లో కన్న తక్కువగా ఉన్నదని అనడం లేదు. వస్తువైవిధ్యం, శిల్ప వైవిధ్యం పెరగాలనేదే ఇక్కడ చెప్పదల్చుకున్న ముఖ్య ఉద్దేశం. ఎప్పుడైతే సామాజికత, సామాజిక ప్రయోజనం, సామాజిక స్పృహ కవిత్వంలో తప్పనిసరిగా ఉండవలసిన అంశాలు అనే అభిప్రాయాన్ని స్థిరపరచుకుంటామో, అప్పుడే మన కవిత్వంలో వస్తువులు సగానికి పైగా అదృశ్యమవుతాయి. అదేవిధంగా ప్రేమ, బాల్యం, అమ్మ, నాన్న, పుట్టిన ఊరు వీటి గురించే పదేపదే రాయడం వల్ల అవి అరిగిపోయిన వస్తువులుగా మారిపోతాయి.. మారిపోయాయి కూడా. సామాజికతను కలిగిన వస్తువులతో కవిత్వం రాయడం మంచిదే కానీ, తక్కినవి తప్పకుండా నిరసించదగినవి అని అనలేం కదా! కాబట్టి, అన్నిరకాల అంశాలనూ స్వీకరించగల దృక్పథాన్ని అలవర్చుకుంటే, కవిత్వంలో వస్తువైవిధ్యం పెరుగుతుంది. ఒకే వస్తువును తీసుకుని కవితలు రాయడమనేది సాధారణంగా జరగదు కానీ, 'ఒకే రకానికి చెందిన' వస్తువులను తీసుకుని రాయడం ఇప్పుడు తరచుగా జరుగుతున్నది. పర్సనల్ కవిత్వం, కంప్లయింట్ కవిత్వం, టెంప్లేట్ కవిత్వం పుంఖానుపుంఖాలుగా వెలువడుతున్నాయి. రాయడానికి ఈ ప్రపంచంలో కొన్ని వందల వస్తువులున్నా అవే అవే అంశాలను మళ్లీ మళ్లీ ఎంచుకోవడం సాధారణమైపోయింది. అంటారొకరువాహనం మీద పోతుంటే డ్రైవింగ్ ఎక్కడ నేర్చుకున్నావంటారొకరు ఏదైనా వస్తువు ధర అడుగుతుంటే నీకు బేరం చేయడం వచ్చా అని దెప్పిపొడుస్తుంది ఆవిడ అన్ని చురకత్తుల్ని తప్పించుకోవాలనుకుంటాను చివరికి గాయపడ్డాకే ఇల్లు చేరుకుంటాను ఈ కవితలో సామాజికత లేదని చెప్పగలమా? ఇటువంటి కవితలు మరెన్నో కూడా మన సాహిత్యంలో ఉంటాయి. దీన్ని కేవలం ఒక శాంపిల్‌గా చూపిస్తున్నాను. కవిత్వంలో సామాజికత లేనంత మాత్రాన కవిత్వ ఊహలోని విశిష్టతను, వినూత్నత్వాన్ని ఇష్టపడకూడదా? ఏ కొత్తదనమూ లేని, అరిగిపోయిన వస్తువులతో రాసిన కవిత్వాన్ని అభిమానిస్తాం కానీ, కల్పనలో వైవిధ్యాన్ని చూపించే కవితలను సామాజికత లేదనే నెపంతో తిరస్కరిస్తాం చిత్రంగా! కేవలం నవ్యత కారణంగానైనా అటువంటి కవిత్వాన్ని అభినందించవచ్చు. శంభు ఆర్ రాసిన ఆంగ్ల కవితకు తెలుగు అనువాదంలోని ఒక భాగాన్ని ఇస్తున్నాను. చదివి, వస్తువులోని %జుతీఅఐఎ% ని ఆనందించండి. ఫుట్ పాత్ మీదనుండి రోడ్డుమీదికి అడుగు వేస్తూ, పెద్ద వానచినుకులను సామూహిక ఆత్మహత్యల నుండి రక్షించేందుకు నా గొడుగును విప్పుతాను ఆభిజాత్యం అతిగా వున్న చినుకులు పైన మెరిసే లోహపు శలాక మొనమీద దూకి తమను తాము అంతమొందించుకుంటాయి మిగతావి టప్పుమని మెత్తని శబ్దం చేస్తూ నల్లని గుడ్డమీద పడుతై సామాజికత అనే విషయాన్ని పక్కనపెట్టి చూస్తే, (లాగా)ను వస్తువు చేసుకుని ఆంగ్ల కవితను రాశాడొకాయన! అదేవిధంగా మరి అనేది ఒక ఆంగ్లకథకు శీర్షిక. నిజానికి ఈ రెండు ఆత్మాశ్రయ రచనలు కావు. సమాజపు పోకడలతో పరోక్షమైన సంబంధం కలిగి ఉన్నవే. అనే ప్రశ్నను ఇతివృత్తం చేసుకొని కథను అల్లడం ఎంత అపురూపమైన విషయం! ఈ కవిత, కథలు జాతీయ స్థాయిని కలిగిన ప్రసిద్ధ పత్రికల్లో వచ్చాయి. ఇట్లా అరుదైన చిన్న అంశాలను వస్తువులుగా, ఇతివృత్తాలుగా చేసుకుని వాటి చుట్టూ మంచి శిల్పాన్ని అల్లుతూ రచనలు చేయడం వస్తువైవిధ్యానికి, శిల్పవైవిధ్యానికి తోడ్పడుతుంది. అయితే, అలా రాయడం వల్ల సమాజానికి ఏం ప్రయోజనం చేకూరుతుంది, అనే ఒక ప్రశ్న తలెత్తుతుంది ఇక్కడ. సమాజానికి పెద్దమొత్తంలో చేకూరకపోయినా సాహిత్యానికి చేకూరుతుంది కదా అంటే, అది వృథా అనేవాళ్లుంటారు మనలో చాలా మంది. అంటే ఒకే పద్ధతిలో డైరెక్ట్‌గా రాసినవే మంచివి అని అర్థం. ఇట్లాంటి వైఖరి వలన తెలుగు కవిత్వంలో వస్తుశిల్పాల వైవిధ్యం కొరవడుతున్నది. ఒకే వస్తువును తీసుకుని కవితలు రాయడమనేది సాధారణంగా జరగదు కానీ, 'ఒకే రకానికి చెందిన' వస్తువులను తీసుకుని రాయడం ఇప్పుడు తరచుగా జరుగుతున్నది. పర్సనల్ కవిత్వం, కంప్లయింట్ కవిత్వం, టెంప్లేట్ కవిత్వం పుంఖానుపుంఖాలుగా వెలువడుతున్నాయి. రాయడానికి ఈ ప్రపంచంలో కొన్ని వందల వస్తువులున్నా అవే అవే అంశాలను మళ్లీ మళ్లీ ఎంచుకోవడం సాధారణమైపోయింది.

చదవండి: దారిలో నడుస్తుంటే 'చక్కగా నడవరాదా'

సింధు గంగా.. రెండింటిలో ఏ నది పెద్దది?



పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి తర్వాత సింధు జల ఒప్పందాన్ని నిలిపివేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం నుండి, సింధు నది వార్తల్లో నిలిచింది. దాదాపు 3000 కిలోమీటర్ల పొడవున్న ఈ నదిని పాకిస్తాన్ జీవనాధారంగా పరిగణిస్తారు. గంగా నదిని భారతదేశం జీవనాధారంగా పరిగణిస్తున్నట్లే.. కోట్ల విలువైన వ్యాపారం సింధు నది నీటితోనే నడుస్తుంది. సింధు - గంగా నది రెండింటిలో ఏ నది పెద్దది? ఏ నది నీరు ఎక్కువగా ప్రవహిస్తుంది? రెండు నదుల గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను తెలుసుకుందాం. సింధు - గంగా.. రెండు నదులు హిమాలయాల ఒడి నుంచే ఉద్భవించాయి. కానీ వాటి దిశలు మాత్రం పూర్తి భిన్నంగా ఉంటాయి. నదుల విభజనలాగే దేశాలు కూడా విడిపోయాయి. కానీ కోట్లాది మంది ప్రజలు ఈ రెండు నదుల నీటిపై ఆధారపడి ఉన్నారు.సింధు - గంగా.. రెండు నదులు హిమాలయాల ఒడి నుంచే ఉద్భవించాయి. కానీ వాటి దిశలు మాత్రం పూర్తి భిన్నంగా ఉంటాయి. నదుల విభజనలాగే దేశాలు కూడా విడిపోయాయి. కానీ కోట్లాది మంది ప్రజలు ఈ రెండు నదుల నీటిపై ఆధారపడి ఉన్నారు.సింధు నది దాని మూలమైన చైనాలోని బోఖర్ చు హిమానీనదం నుంచి అరేబియా సముద్రం వరకు 3180 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. సింధు నది సెకనుకు సగటున 6000 నుండి 7000 క్యూబిక్ మీటర్ల నీటిని (క్యూసెక్స్) తనతో ప్రయాణంలో తీసుకువెళుతుంది.సింధు నది దాని మూలమైన చైనాలోని బోఖర్ చు హిమానీనదం నుంచి అరేబియా సముద్రం వరకు 3180 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. సింధు నది సెకనుకు సగటున 6000 నుండి 7000 క్యూబిక్ మీటర్ల నీటిని (క్యూసెక్స్) తనతో ప్రయాణంలో తీసుకువెళుతుంది.గంగా నది తన జన్మస్థలమైన గంగోత్రి హిమానీనదం నుంచి బంగాళాఖాతం వరకు 2,252 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. గంగా నది సెకనుకు సగటున 12,000 నుండి 16,000 క్యూబిక్ మీటర్ల నీటిని తనతో పాటు బంగాళాఖాతం వైపుగా తీసుకువెళుతుంది. భారతదేశంలో సింధు నది 710 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉన్నందున గంగా నది సింధు కంటే పెద్దదిగా పరిగణించడం జరిగింది.గంగా నది తన జన్మస్థలమైన గంగోత్రి హిమానీనదం నుంచి బంగాళాఖాతం వరకు 2,252 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. గంగా నది సెకనుకు సగటున 12,000 నుండి 16,000 క్యూబిక్ మీటర్ల నీటిని తనతో పాటు బంగాళాఖాతం వైపుగా తీసుకువెళుతుంది. భారతదేశంలో సింధు నది 710 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉన్నందున గంగా నది సింధు కంటే పెద్దదిగా పరిగణించడం జరిగింది.సింధు నది టిబెట్ (చైనా) నుండి ప్రారంభమై భారతదేశంలోకి ప్రవేశిస్తుంది. ఆ తరువాత పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ద్వారా పాకిస్తాన్‌లోకి ప్రవేశిస్తుంది. సింధు నది అతిపెద్ద భాగం ఇక్కడ ఉంది. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.16 మిలియన్ చదరపు కిలోమీటర్లు ఉంటుంది.సింధు నది టిబెట్ (చైనా) నుండి ప్రారంభమై భారతదేశంలోకి ప్రవేశిస్తుంది. ఆ తరువాత పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ద్వారా పాకిస్తాన్‌లోకి ప్రవేశిస్తుంది. సింధు నది అతిపెద్ద భాగం ఇక్కడ ఉంది. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.16 మిలియన్ చదరపు కిలోమీటర్లు ఉంటుంది.గంగానది భారతదేశం లోని ఉత్తరాఖండ్ పర్వతాల నుంచి ఉద్భవించి ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ మైదానాల గుండా ప్రవహిస్తుంది. తర్వాత అది బంగ్లాదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. అక్కడ దీనిని పద్మ అని పిలుస్తారు. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.09 మిలియన్ చదరపు కిలోమీటర్లు.గంగానది భారతదేశంలోని ఉత్తరాఖండ్ పర్వతాల నుంచి ఉద్భవించి ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ మైదానాల గుండా ప్రవహిస్తుంది. తర్వాత అది బంగ్లాదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. అక్కడ దీనిని పద్మ అని పిలుస్తారు. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.09 మిలియన్ చదరపు కిలోమీటర్లు.గంగా నది ప్రధాన ఉపనదులలో యమునా, ఘఘ్రా, కోసి, గండక్, సన్, చంబల్ ఉన్నాయి. సింధు నదికి ప్రధాన ఉపనదులు చీనాబ్, సట్లెజ్, బియాస్, రావి నదులు ఉన్నాయి. భారత్ - పాకిస్తాన్‌లలో దాదాపు 30 కోట్ల మంది సింధు నదీ పరీవాహక ప్రాంతంపై, భారతదేశం- బంగ్లాదేశ్‌లలో దాదాపు 40 కోట్ల మంది గంగా నదీ పరీవాహక ప్రాంతంపై ఆధారపడి ఉన్నారు.గంగా నది ప్రధాన ఉపనదులలో యమునా, ఘఘ్రా, కోసి, గండక్, సన్, చంబల్ ఉన్నాయి. సింధు నదికి ప్రధాన ఉపనదులు చీనాబ్, సట్లెజ్, బియాస్, రావి నదులు ఉన్నాయి.భారత్ - పాకిస్తాన్‌లలో దాదాపు 30 కోట్ల మంది సింధు నదీ పరీవాహక ప్రాంతంపై, భారతదేశం- బంగ్లాదేశ్‌లలో దాదాపు 40 కోట్

ఏడేళ్లలో రూ.లక్షను రూ.65 లక్షలు చేసిన మల్టీబ్యాగర్ స్టాక్ ఇదే..!



రక్షణ రంగ మల్టీబ్యాగర్ అపోలో మైక్రో సిస్టమ్స్ షేర్లు దూసుకెళ్తున్నాయి. విశ్లేషకుల అంచనాలను మించిన సెప్టెంబర్-త్రైమాసిక ఫలితాలను విడుదల చేసిన తర్వాత, ఈ స్టాక్‌పై కొనుగోలు ఆసక్తి గణనీయంగా పెరిగింది. ఈ సానుకూల ఫలితాల కారణంగా దేశీయ బ్రోకరేజ్ సంస్థ సిస్టమాటిక్స్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ కూడా ఈ స్టాక్‌పై తన బుల్లిష్ వైఖరిని కొనసాగించింది. ఈ స్టాక్ కు బై రేటింగ్‌ను ఇచ్చి ఒక్కో షేరుకు రూ.570 టార్గెట్ ధరను నిర్ణయించింది. ఇది స్టాక్ తాజా ముగింపు ధర అయిన రూ.423 నుంచి 36 శాతం వృద్ధి సూచిస్తోంది. ఈ వారం ప్రారంభంలో కంపెనీ తన ఫలితాలు ప్రకటించింది. నికర లాభం గతేడాదితో పోలిస్తే 55.6% పెరిగి రూ.48.4 కోట్లకు చేరింది. అదే సమయంలో కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం గతేడాదితో పోలిస్తే 72.2% పెరిగి రూ.388 కోట్లకు చేరింది. ఎబిట్డా గతేడాదితో పోలిస్తే 87.6% పెరిగి రూ.59.2 కోట్ల నుంచి రూ.111 కోట్లకు చేరుకుంది. కాగా ఎబిట్డా మార్జిన్ 26.3 శాతం నుంచి 28.6 శాతానికి విస్తరించింది. మైన్స్ (మార్చి '27 లోపు అంచనా), మూరెడ్ మైన్స్, పినాకా ఆర్డర్లు సమీప భవిష్యత్తులో రానుండటంతో బలమైన ఆర్డర్ల పరంపర పటిష్టంగా కొనసాగుతోంది. రాబోయే రెండేళ్లలో కంపెనీ రూ.120 బిలియన్ల ఆర్డర్ల ప్రవాహాన్ని అంచనా వేస్తోందని సిస్టమాటిక్స్ తెలిపింది. నష్టాలకు బ్రేక్.. సెన్సెక్స్ 905 పాయింట్ల జంప్.. స్టాక్ మార్కెట్ ర్యాలీకి 3 కారణాలు ఇవే.. ఇందులో కొన్ని పెద్ద ప్రాజెక్టులలో వీమైన్, హెవీ వెయిట్ టార్పెడో ,, పినాకా, హెవీ వెయిట్ టార్పెడో ఉన్నాయి. 2026 సంవత్సరం పొడవునా మార్కెట్లు అత్యంత అస్థిరంగా ఉన్నప్పటికీ, ఈ స్టాక్ తన విజయ పరంపరను కొనసాగిస్తూ, ఈ ఏడాది ఇప్పటివరకు 52 శాతం వరకు పెరిగింది. తాజా లాభాలతో ఈ షేరు వరుసగా ఏడవ ఏడాది కూడా తన వృద్ధిని కొనసాగించింది. 2023లో 290 శాతం లాభాన్ని నమోదు చేసిన ఈ షేరు 2025లో మరో 135 శాతం బలమైన రాబడిని అందించింది. గత మూడేళ్లలో ఈ షేరు మొత్తం 454 శాతం వృద్ధిని, గత ఐదేళ్లలో 3,400 శాతం వృద్ధిని సాధించింది. 2019లో నమోదైన కనిష్ట ధర రూ.6.50తో పోలిస్తే ఇప్పటివరకు ఈ షేరు 6,284% పెరిగింది. 2019లో ఈ స్టాక్ లో రూ.లక్ష పెట్టుబడి పెడితే దాని విలువ రూ.65 లక్షలకు చేరింది. సంపూర్ణ ఆయుధ వ్యవస్థల రూపకల్పన, అభివృద్ధిని చేపట్టేందుకు, ఈ సంస్థ ఆగస్టు 21, 2026న 'శౌర్యస్త్ర డిఫెన్స్ సిస్టమ్స్' అనే కొత్త సంస్థను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా రూ.34,000 వెచ్చించి 3,400 షేర్లను కొనుగోలు చేయడం ద్వారా, ఈ సంస్థ 34% వాటాను సొంతం చేసుకుంది. దీనితో ఆ కొత్త సంస్థ ఒక అసోసియేట్ కంపెనీగా మారింది. ఈ సంస్థకు డాక్టర్ వి.కె. సరస్వత్ నాయకత్వం వహిస్తున్నారు. భారత రక్షణ పరిశోధన, విధాన రూపకల్పన రంగంలో ఆయనకు నాలుగు దశాబ్దాల అనుభవం ఉంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారా..!



మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెడితే మంచి రాబడులు వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే దీర్ఘకాలంలో పెట్టుబడులు పెడితేనే సాధ్యమని వివరిస్తున్నారు. రిస్క్ తీసుకునేవారికి స్మాల్ క్యాప్ ఫండ్లు మంచి ఎంపికగా పేర్కొంటున్నారు. సగటు రోలింగ్ రాబడులు, గత మూడేళ్లలో స్థిరత్వం, నష్టభయం, మెరుగైన పనితీరు, ఆస్తుల పరిమాణం ఆధారంగా ఎంపిక చేసిన స్మాల్‌క్యాప్ మ్యూచువల్ ఫండ్లు ఏమిటో చూద్దాం. యాక్సిస్ స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్. ఈ ఫండ్ ను 2013 నవంబర్ లో ప్రారంభమైంది. ఈ స్మాల్‌క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో రోలింగ్ ఫ్రీక్వెన్సీ ఆధారంగా 25 శాతం రాబడిని అందించింది. యాక్సిస్ స్మాల్ క్యాప్ ఫండ్ గత ఆరు నెలలుగా మూడవ క్వార్టైల్‌లో కొనసాగుతోంది. అంతకు ముందు ఈ పథకం రెండవ క్వార్టైల్‌లో ఉండేది. ఎస్బీఐ స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్. ఈ ఫండ్ ను 2009 డిసెంబర్ లో ప్రారంభించారు. ఈ స్మాల్‌క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో రోలింగ్ ఫ్రీక్వెన్సీ ఆధారంగా 24% రాబడిని అందించింది. ఎస్‌బిఐ స్మాల్ క్యాప్ ఫండ్ గత మూడు నెలలుగా మూడవ క్వార్టైల్‌లో ఉంది. అంతకు ముందు ఈ పథకం నాల్గవ క్వార్టైల్‌లో ఉండేది. కోటక్ స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్. ఈ ఫండ్ ను 2005 ఫిబ్రవరిలో ప్రారంభించారు. గత మూడేళ్లలో రోలింగ్ ఫ్రీక్వెన్సీ ఆధారంగా 26% రాబడిని అందించింది. గత దీపావళి నుంచి అత్యధిక రాబడి ఇచ్చిన మ్యూచువల్ ఫండ్లు..! కోటక్ స్మాల్ క్యాప్ ఫండ్ గత నెలలో మూడవ క్వార్టైల్‌లో ఉంది. అంతకు ముందు ఈ పథకం నాల్గవ క్వార్టైల్‌లో ఉండేది. నిప్పాన్ ఇండియా స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్. ఈ ఫండ్ ను 2010 డిసెంబర్ లో ప్రారంభించారు. ఈ స్మాల్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లుగా రోలింగ్ ఫ్రీక్వెన్సీ ఆధారంగా 33.5% రాబడిని అందించింది. నిప్పన్ ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లుగా మూడవ క్వార్టైల్‌లో ఉంది. ఇంతకుముందు ఈ పథకం రెండవ క్వార్టైల్‌లో ఉండేది. స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెడితే రిస్క్ ఉంటుందని గుర్తుంచుకోవాలి. పెట్టుబడి మొత్తం స్మాల్ క్యాప్ లో పెట్టుబడిపడి పెడితే రిస్క్ ఎక్కువగా ఉంటుంది. ఉదాహరణకు మీరు నెలకు రూ.10 వేల పెట్టుబడి పెట్టాలనుకుంటే అందులో రూ.4 వేలు స్మాల్ క్యాప్, రూ.2 వేలు మిడ్ క్యాప్, రూ.2 వేలు లార్జ్ క్యాప్, మరో రూ.2 వేలు ఫ్లెక్సీ క్యాప్ లేదు మల్టీ క్యాప్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెడితే సరిపోతుంది. మీరు ఈ పెట్టుబడిని 5 నుంచి 8 సంవత్సరాలు కొనసాగిస్తే మంచి రాబడి వచ్చే అవకాశం ఉంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

పంజాబ్ నేషనల్ బ్యాంకులో భారీ మోసం.. ఖాతాదారుల డబ్బును కొట్టేసిన సిబ్బంది



బ్యాంకులో డబ్బులు ఉంటే భద్రంగా ఉంటాయనుకుంటాం. కానీ బ్యాంకుల్లో డబ్బులకు కూడా భద్రత ఉండడం లేదు. తాజాగా దేశీయ బ్యాంకింగ్ రంగంలో మరో భారీ మోసం సంచలనం సృష్టిస్తోంది. ఈ కుంభకోణం పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో వెలుగులోకి వచ్చింది. గ్రేటర్ నోయిడాలోని ఓ పీఎన్‌బీ శాఖలోని ఖాతాల్లోని రూ.35 కోట్ల వరకు డబ్బు మాయమైనట్లు ఆరోపణలు వచ్చాయి. సేవింగ్స్ అకౌంట్లు, ఫిక్సెడ్ డిపాజిట్ల నుంచి ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే డబ్బులు ఖాళీ కావడంతో అకౌంట్ హోల్డర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలోని సెక్టర్ పై-1లో ఉన్న పీఎన్‌బీ బ్రాంచ్‌లో ఈ భారీ అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఖాతాదారుల ప్రమేయం లేకుండానే వారి అకౌంట్ల నుంచి డబ్బు ట్రాన్స్‌ఫర్ కావడం, ఎఫ్‌డీలను ప్రీ-మెచ్యూర్ క్లోజ్ చేయడం స్థానికంగా సంచలనం సృష్టిస్తోంది. తమ కష్టార్జితం ఒక్కసారిగా ఆవిరైపోవడంతో ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖాతాదారుల ఖాతాల నుంచి భారీగా డబ్బులు డ్రా అవుతున్నా, ఎవరికీ ఎలాంటి ఎస్ఎంఎస్ కూడా రాలేదని తెలుస్తోంది. విజేంద్ర సింగ్ అనే వ్యక్తి సేవింగ్స్ అకౌంట్ బ్యాలెన్స్ రూ.88 లక్షల నుంచి రూ.లక్షకు తగ్గింది. అతను యూపీఐ యాప్‌లో బ్యాలెన్స్ తగ్గడంతో వెంటనే బ్యాంకుకు పరుగెత్తాడు. హనీఫ్ ఖాన్ అనే మరో ఖాతాదారుడి ఖాతాలో రూ. 39 లక్షలు పూర్తిగా డెబిట్ అయ్యాయి. ఆ ఖాతాలను రద్దు చేయనున్న పంజాబ్ నేషనల్ బ్యాంక్..! బ్యాలెన్స్ చెక్ చేసుకునే వరకు అతనికి డబ్బులు కట్ అయినట్లు తెలియదు. అతను తనకు ఎలాంటి మెసేజ్ రాలేదని చెప్పాడు. అంతేకాకుండా ఎక్కడా సంతకాలు కూడా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. మరో ఖాతాదారుడి ఖాతాలో ఉన్న రూ.9 లక్షలు కూడా డెబిట్ అయ్యాయి. విషయం తెలుసుకున్న అతను వెంటనే బ్యాంకుకు పరుగెత్తాడు. అయితే ఖాతాదారులు తమ పాస్ బుక్ అప్డేట్ చేయమని వచ్చినప్పుడల్లా.. ఆర్‌బీఐ ఆడిట్ జరుగుతోందని చెప్పి బ్యాంకు సిబ్బంది వెనక్కు పంపించేవారని ఖాతాదారులు చెబుతున్నారు. ఈ బ్యాంక్ దేశవ్యాప్తంగా సంచలనంగా మారడంతో పంజాబ్ నేషనల్ బ్యాంకు చర్యలు చేపట్టింది. గ్రేటర్ నోయిడాలోని ఆ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్‌తో సహా మొత్తం 5 మంది ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు ప్రకటించింది. ఆ బ్రాంచ్ సిబ్బందిని పూర్తిగా మార్చేసినట్లు వివరించింది. డబ్బులు పోగొట్టుకున్న బాధితుల ఫిర్యాదు మేరకు బీటా-2 పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటివరకు 18 మంది బాధితులు ఫిర్యాదుచేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసు తీవ్రతను బట్టి దర్యాప్తును ఆర్థిక నేరాల విభాగానికి బదిలీ చేసే అవకాశం ఉందిని తెలుస్తోంది. పీఎన్‌బీ యాంటీ కరప్షన్ టీమ్ కూడా దీనిపై అంతర్గత విచారణ జరుపుతున్నట్లు సమాచారం. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

గురువారం 5 శాతం పెరిగిన జియో ప్లాట్‌ఫామ్స్.. ఐపీఓ వచ్చిన వారికి పండగే..!



ముఖేష్ అంబానీకి చెందిన టెలికాం, డిజిటల్ విభాగం జియో ప్లాట్‌ఫామ్స్ తన వి3.2 బిలియన్ల ఐపీఓ తర్వాత బుధవారం నాడు ఎన్ఎస్ఈ, బీఎస్ఈలలో రూ.1,358 వద్ద లిస్ట్ అయిన సంగతి తెలిసిందే. ఇది రూ.1,119 ఆఫర్ ధర కంటే 21.36 శాతం ప్రీమియంలో లిస్ట్ అయింది. ఆ తర్వాత కూడా షేర్లు పెరిగాయి. గురువారం నాడు ఈ స్టాక్ తన లాభాల జోరును కొనసాగించి 5 శాతం పెరిగి రూ.1,489.70కి చేరుకుంది. ఈ కంపెనీ ఇప్పుడు మెటా, అలీబాబా వంటి ప్రపంచ టెక్నాలజీ దిగ్గజాలైన వి100 బిలియన్ల ఎలైట్ క్లబ్‌లో చేరింది. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఆరవ అత్యంత విలువైన టెలికాం సంస్థగా నిలిచింది.ఈ ఐపీఓకు భారీగా డిమాండ్ వచ్చింది. ఈ నేపథ్యంలో మంచి లిస్టింగ్ ఉంటుందని భావించారు. జియో బుక్-బిల్డ్ ఇష్యూ విలువ రూ. 30,187.65 కోట్లు కాగా, దీనికి 22.19 రెట్లు అధికంగా సబ్‌స్క్రిప్షన్ లభించింది. మొదటి రోజే, కేవలం 100 నిమిషాల్లోనే ఇది పూర్తిగా సబ్‌స్క్రయిబ్ అయింది. మ్యూచువల్ ఫండ్స్, బీమా సంస్థల వంటి పెద్ద సంస్థాగత పెట్టుబడిదారులు తమకు కేటాయించిన వాటాలన్నింటినీ మొదటి 10 నిమిషాల్లోనే దక్కించుకున్నాయి. దశాబ్దం క్రితం, ఈ కంపెనీ టెలికాం రంగంలో ఒక విప్లవాత్మక సంస్థగా తన ప్రస్థానాన్ని ప్రారంభించింది. జియో మీకు ఉచిత సిమ్ ఇచ్చిన విషయం గుర్తుందా దలాల్ స్ట్రీట్‌లోకి దాని ప్రవేశం ఆ ప్రయాణంలో ఒక సరికొత్త మైలురాయిని సూచిస్తుంది. భారీ నష్టాల నుంచి కోలుకున్న దలాల్ స్ట్రీట్.. యూఎస్ ఫెడ్ రేట్ల ఊరట, తగ్గిన క్రూడ్ ఆయిల్ ధరలతో ఎగబాకిన నిఫ్టీ.. కంపెనీ పని తీరు స్టాక్ ప్రైస్ మూమెంటం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. కాగా యాంకర్ ఇన్వెస్టర్లకు జియో ఐపీఓ కోసం ఎగపడిన సంగతి తెలిసింది. వాల్యూవేషన్ పరంగా చూస్తే ఎయిర్ టెల్ తో పోలిస్తే జియో వాల్యూవేషన్ ఎక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు. కాగా జియో ఐపీఓ అక్టోబర్ 21 ప్రారంభం అయింది. అక్టోబర్ 23న ముగిసింది. అక్టోబర్ 26న షేర్లు కేటాయింపు జరిగింది. అక్టోబర్ 27న షేర్లు క్రెడిట్ అయ్యాయి. ఐపీఓ రాని వారికి రీఫండ్ చేశారు. బుధవారం షేర్లు ఎక్సేంజ్ ల్లో లిస్ట్ అయ్యాయి. జియో లిస్టింగ్, మార్కెట్ విలువ పరంగా భారతదేశపు అతిపెద్ద సమ్మేళన సంస్థగా ఉన్న టాటా గ్రూప్‌ను కూడా అధిగమించింది. లిస్టింగ్ రోజున ఈ స్టాక్ 27 శాతం పెరిగింది. దీంతో కంపెనీ విలువ 13.05 ట్రిలియన్లకు పైగా చేరింది. దీని మాతృ సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.15.80 ట్రిలియన్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో భారతదేశంలో అత్యంత విలువైన కంపెనీగా కొనసాగుతోంది. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఎలారా క్యాపిటల్‌తో సహా పలు బ్రోకరేజ్ సంస్థలు, లిస్టింగ్ రోజే జియో ప్లాట్‌ఫామ్స్‌పై సానుకూల అభిప్రాయాలతో కవరేజీని ప్రారంభించాయి. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

ఇషాన్ కిషన్ వస్తే.. వైభవ్ సూర్యవంశీకి చోటు దక్కేనా



న్యూజిలాండ్‌తో నాలుగో టీ20కి టీమిండియా సిద్ధమైంది. ఇప్పటికే సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్.. ఈ మ్యాచ్‌లోనూ గెలిచి ఆధిక్యాన్ని మరింత పెంచుకోవాలని చూస్తోంది. అయితే తుది జట్టు ఎంపికలో ఓ చిక్కు ఎదురవుతోంది. గాయం నుంచి కోలుకుంటున్న ఇషాన్ కిషన్ తిరిగి జట్టులోకి వస్తే ఎవరిని పక్కనపెట్టాలన్నది ఆసక్తికరంగా మారింది. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని కొనసాగించాలా సంజూ శాంసన్‌కు మళ్లీ ఓపెనింగ్ బాధ్యతలు అప్పగించాలా అన్న చర్చ మొదలైంది.

వైభవ్ మెరుపులతో మారిన లెక్కలు

వెల్లింగ్టన్‌లో జరిగిన మూడో టీ20లో వైభవ్ సూర్యవంశీ 19 బంతుల్లోనే 45 పరుగులు చేశాడు. అభిషేక్ శర్మతో కలిసి తొలి వికెట్‌కు 133 పరుగులు జోడించాడు. వీరిద్దరి దూకుడుతో భారత్ 199 పరుగుల లక్ష్యాన్ని కేవలం 13.2 ఓవర్లలోనే ఛేదించింది. దీంతో వైభవ్‌ను కొనసాగించాలన్న వాదనకు బలం చేకూరింది.

ఇషాన్ ఫిట్‌నెస్‌పైనే అందరి దృష్టి

తొలి టీ20లో తొడ కండరాల గాయానికి గురైన ఇషాన్ కిషన్.. రెండు, మూడో మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఆక్లాండ్‌లో భారత జట్టు సాధన సమయంలో అతడు నెట్స్‌లో బ్యాటింగ్ చేశాడు. అయితే నాలుగో టీ20కి అందుబాటులో ఉంటాడా లేదా అన్నది ఇంకా స్పష్టత రాలేదు. సిరీస్‌ను భారత్ ఇప్పటికే 3-0తో కైవసం చేసుకోవడంతో మరి అతడిని ఆడిస్తారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

స్పిన్నర్లకు అవకాశం దక్కేనా

కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి ఇప్పటివరకు ఈ సిరీస్‌లో ఆడలేదు. సిరీస్ భారత్ చేతిలోకి రావడంతో మిగిలిన మ్యాచ్‌ల్లో కొత్త ఆటగాళ్లకు అవకాశాలు కల్పించవచ్చనే అంచనాలున్నాయి. మరోవైపు ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్ మైదానంలో బౌండరీలు చిన్నగా ఉండటంతో బౌలర్ల ఎంపిక కీలకం కానుంది. ఇషాన్ ఫిట్‌నెస్, జట్టు సమతూకాన్ని బట్టి తుది జట్టులో మార్పులు ఉండొచ్చు.

సఫారీ క్రికెటర్ తల్లిపై ఫ్యాన్ ఫన్నీ ప్లకార్డు.. నవ్వులు పూయించిన అభిమాని.. ఇదిగో వీడియో!



దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్‌లో ఓ సరదా సంఘటన చోటుచేసుకుంది. దక్షిణాఫ్రికా వికెట్ కీపర్-బ్యాటర్ ర్యాన్ రికెల్టన్‌ను ఉద్దేశిస్తూ ఓ అభిమాని ఏమాత్రం భయం లేకుండా ప్రదర్శించిన ప్లకార్డు స్టేడియంలో నవ్వులు పూయించింది. ఈ ఘటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.కేప్‌టౌన్ వేదికగా జరుగుతున్న ఈ టెస్ట్ మ్యాచ్ మూడో రోజు ఆటలో ఈ ఘటన జరిగింది. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ సమయంలో.. "ర్యాన్ రికెల్టన్, మీ అమ్మ సింగిల్‌గా ఉన్నారా" అని రాసి ఉన్న ప్లకార్డును ఓ అభిమాని ప్రదర్శించాడు. బ్రాడ్‌కాస్టర్ కెమెరా అతడిపై దృష్టి సారించడంతో ఈ దృశ్యం అందరినీ ఆకర్షించింది.తొలుత ఈ విషయాన్ని గమనించని రికెల్టన్‌కు, సహచర ఆటగాళ్లు చెప్పడంతో మైదానంలోని భారీ స్క్రీన్‌పై చూసుకున్నాడు. ప్లకార్డుతో పాటు కెమెరాలో కనిపించిన ఆ అభిమాని, రికెల్టన్ తల్లిని ఉద్దేశిస్తూ ఫ్లయింగ్ కిస్ కూడా ఇచ్చాడు. ఇది చూసిన రికెల్టన్, వద్దన్నట్లుగా తల అడ్డంగా ఊపుతూనే చిరునవ్వు చిందించాడు.ఇక మ్యాచ్ విషయానికొస్తే, ఈ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో రికెల్టన్ 83 బంతుల్లో 42 పరుగులు చేశాడు. సిరీస్‌లోని తొలి టెస్టులో ఓపెనర్‌గా విఫలమవడంతో, ఆ తర్వాత అతడిని మిడిలార్డర్‌కు మార్చిన సంగతి తెలిసిందే.

ముంబై ఇండియన్స్‌లో కెప్టెన్సీ మార్పు.. హార్దిక్ భవిష్యత్తుపై నీలినీడలు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2027 సీజన్‌కు ముందు ముంబై ఇండియన్స్ (ఎంఐ) ఫ్రాంచైజీలో కీలక మార్పులు చోటుచేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. గత మూడు సీజన్లుగా జట్టుకు నాయకత్వం వహిస్తున్న ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకున్నాయి. అతడిని కెప్టెన్సీ నుంచి తప్పించేందుకు యాజమాన్యం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ జట్టులో కొనసాగినా, అతడికి సారథ్య బాధ్యతలు అప్పగించే అవకాశం లేదని స్పష్టమవుతోంది.గడిచిన 2026 ఐపీఎల్ సీజన్‌లో ముంబై ఇండియన్స్ ప్రదర్శన అత్యంత నిరాశాజనకంగా ఉంది. 14 మ్యాచ్‌లలో కేవలం 4 విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో నిలిచింది. ఈ పేలవ ప్రదర్శన నేపథ్యంలో ఫ్రాంచైజీ ఇప్పటికే కోచింగ్ బృందంలో మార్పులు చేపట్టింది. మహేల జయవర్దనే స్థానంలో కీరన్ పొలార్డ్‌ను కొత్త హెడ్ కోచ్‌గా నియమించింది. ఈ సందర్భంగా పొలార్డ్ మాట్లాడుతూ "పాండ్యా కెప్టెన్సీ అతడు ఆశించిన స్థాయిలో సాగలేదు" అని వ్యాఖ్యానించడం గమనార్హం.ఐపీఎల్ 2027 రిటెన్షన్ గడువు సమీపిస్తున్న తరుణంలో కెప్టెన్సీ ఎంపికపై ముంబై యాజమాన్యం తీవ్రంగా చర్చిస్తోంది. జట్టును ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపిన అనుభవజ్ఞుడైన మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, యువ బ్యాటర్ తిలక్ వర్మ పేర్లు ప్రధానంగా పరిశీలనలో ఉన్నాయి. వీరితో పాటు సీనియర్ ఆటగాళ్లు సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రాల పేర్లను కూడా అంతర్గత చర్చల్లో ప్రస్తావిస్తున్నప్పటికీ, బుమ్రాపై కెప్టెన్సీ భారం మోపేందుకు యాజమాన్యం సుముఖంగా లేదని సమాచారం.మరోవైపు హార్దిక్ పాండ్యాను ఇతర ఫ్రాంచైజీలకు ట్రేడ్ చేసే అవకాశాలపైనా ఊహాగానాలు కొనసాగుతున్నాయి. కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ వంటి ఫ్రాంచైజీలు అతడిపై ఆసక్తి చూపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. యశస్వి జైస్వాల్, హర్షిత్ రాణా లేదా శివమ్ దూబే వంటి ఆటగాళ్లతో ప్లేయర్-ఎక్స్ఛేంజ్ ప్యాకేజీలు కూడా చర్చకు వస్తున్నా, ఇప్పటివరకు ఏ ఒప్పందం ఖరారు కాలేదు.ఒకవేళ సరైన ట్రేడ్ ఆఫర్ రాకపోతే, కెప్టెన్సీ ఇచ్చినా ఇవ్వకపోయినా మరో ఏడాది జట్టుతోనే కొనసాగేందుకు హార్దిక్ సిద్ధంగా ఉన్నాడని ఓ ఐపీఎల్ వర్గం తెలిపింది. ప్రస్తుతం ముంబై ఇండియన్స్ యాజమాన్యం అన్ని కోణాల్లోనూ ఆలోచిస్తోంది. ట్రేడ్ ఆఫర్ల లాభనష్టాలను బేరీజు వేస్తూ, జట్టు పునర్నిర్మాణ ప్రణాళికలతో తుది నిర్ణయం తీసుకోనుంది.



శబరిమల నేపథ్యంలో డివోషనల్ థ్రిల్లర్.. 'హరివరాసనం' ఫస్ట్ లుక్ విడుదల!

మలయాళ నటుడు సాయిజు కురుప్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'హరివరాసనం' నుంచి మేకర్స్ తాజాగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది జనవరి 15న మకర సంక్రాంతి సందర్భంగా భారీ ఎత్తున థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమలలో వేలాది మంది భక్తుల నడుమ హీరో సాయిజు కురుప్, విన్నారి బేబీ ఈవాతో కలిసి స్వామి సన్నిధిలో ప్రార్థన చేస్తున్నట్లుగా ఈ పోస్టర్ ఉంది. కేవలం భక్తి మార్గానికి మాత్రమే పరిమితం కాకుండా, ఒక తండ్రి – కూతుళ్ల భావోద్వేగ ప్రయాణం నేపథ్యంలో ఈ కథ నడుస్తుందని మేకర్స్ తెలిపారు. ప్రముఖ దర్శకుడు రాజేష్ నాయర్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సాయిజు కురుప్‌తో పాటు కోలీవుడ్ ప్రముఖ నటుడు యోగి బాబు, సితార విజయన్, సంపత్ రాజ్, జాయ్ మాథ్యూ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

నక్సలైట్ నాయకుడిగా ఆర్. నారాయణమూర్తి.. యూట్యూబ్‌లో దూసుకుపోతున్న 'హుషారు 2' టీజర్



టాలీవుడ్‌లో ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా సంచలన విజయం సాధించిన చిత్రం 'హుషారు' (2018). సున్నితమైన హాస్యం, స్నేహం మరియు యువతను ఆకట్టుకునే అంశాలతో తెరకెక్కిన ఈ చిత్రానికి సీక్వెల్‌గా ఇప్పుడు 'హుషారు 2' వస్తోంది. తాజాగా ఈ సినిమాకి సంబంధించిన టీజర్‌ను మేకర్స్ విడుదల చేయగా, సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతూ యూట్యూబ్‌లో దూసుకుపోతోంది. మొదటి భాగాన్ని మించిన వినోదం, డబుల్ మ్యాడ్నెస్ మరియు ఊహించని యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఈ టీజర్ ప్రేక్షకులను కట్టిపడేస్తోంది. చిత్రగుంజ్ నేపథ్యంలో కథ.. 'బాయ్స్ ఆర్ బ్యాక్' అనే బ్యాప్షన్‌తో మొదలయ్యే ఈ టీజర్‌లో, రాహుల్ రామకృష్ణ తన గ్యాంగ్‌తో కలిసి ఒక ప్రేక్ష ఐడియాను నిజం చేసుకోవడం కోసం 'చిత్రగుంజ్' ప్రాంతానికి వెళ్లడం చూపించారు. అడవి నేపథ్యంలో సాగే ఈ ప్రయాణంలో విలన్ల నుంచి తప్పించుకునే క్రమంలో కథ ఎన్నో ఆసక్తికర మలుపులు తిరుగుతుంది. ఈ టీజర్‌లో అందరికంటే ప్రధాన ఆకర్షణ, హైలైట్ పీపుల్స్ స్టార్ ఆర్. నారాయణమూర్తి ఎంట్రీ. సాధారణంగా కమర్షియల్ చిత్రాలకు, ప్రత్యేక పాత్రలకు దూరంగా ఉండే ఆయన.. ఈ యూత్‌ఫుల్ సినిమాలో సాయుధ నక్సలైట్ నాయకుడిగా కనిపించి అందరినీ విపరీతంగా ఆశ్చర్యపరిచారు. టీజర్ చివరిలో ఆయన చెప్పే "తమ్ముళ్లూ వేట మొదలెడదామా!" అనే పవర్‌ఫుల్ డైలాగ్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. మొదటి భాగంలో 'కబూమ్' బీర్ తయారీ చుట్టూ సరదా సన్నివేశాలు నడిస్తే, ఈ సీక్వెల్‌లో 'టేకిలా' బిజినెస్ మరియు అడవి నేపథ్యంలో సాగే యాక్షన్, కామెడీ ఎపిసోడ్స్ హైలైట్‌గా నిలవనున్నాయి. రాహుల్ రామకృష్ణ తనదైన శైలి స్టైర్లు, కామెడీ ట్రమింగ్‌తో టీజర్‌ను మరింత నవ్వులు పూయించేలా మార్చారు. ఈ చిత్రంలో రాహుల్ రామకృష్ణ, అశోక్ గల్లా, రవి అంబోనీ, దినేష్ తేజ్, శశిధర్ కొచర్లకోట, విధి యాదవ్, అభిజ్ఞ ఉతులూరు తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మొదటి చిత్రాన్ని విజయవంతంగా తెరకెక్కించిన శ్రీహర్ష కొనుగంటి ఈ చిత్రానికి కూడా దర్శకత్వం వహిస్తున్నారు.

'రామాయణ' చూసి ఆశ్చర్యపోయా..

'లార్డ్ ఆఫ్ ది రింగ్స్'తో పోల్చిన హాలీవుడ్ విమర్శకుడు!



భారతీయ ఇతిహాసం ఆధారంగా తెరకెక్కుతున్న భారీ చిత్రం 'రామాయణ: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్'పై అంతర్జాతీయ స్థాయిలో ఆసక్తి పెరుగుతోంది. ఈ సినిమా ప్రపంచ ప్రీమియర్ లాస్ ఏంజెలెస్‌లో బుధవారం ఉదయం భారత కాలమానం ప్రకారం జరిగింది. చిత్ర బృందంతో పాటు పలువురు అంతర్జాతీయ సినీ విమర్శకులు ఈ ప్రత్యేక ప్రదర్శనకు హాజరయ్యారు. సినిమా ఇంగ్లిష్ వెర్షన్‌ను వీక్షించిన ఓ విమర్శకుడు చేసిన పోస్ట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 2001లో విడుదలైన 'ది లార్డ్ ఆఫ్ ది రింగ్స్' సినిమా చూసినప్పుడు కలిగిన అద్భుతమైన అనుభూతి, ఇప్పుడు 'రామాయణ' చిత్రాన్ని చూసినప్పుడు మరోసారి కలిగిందని ఆ అంతర్జాతీయ విమర్శకుడు పేర్కొన్నారు. ఈ కామెంట్స్ సినిమా తనపై ఎంతటి ప్రభావం చూపిందో తెలియజేస్తోంది. ముఖ్యంగా భగవాన్ శ్రీరాముడి పాత్రను తెరపై ఆవిష్కరించిన తీరును ఆయన ప్రశంసించారు. అయితే, ప్రస్తుతం సినిమా పూర్తి సమీక్షలను ప్రచురించడంపై ఆంక్షలు ఉండటంతో కథ, నటీనటుల ప్రదర్శన, సాంకేతిక అంశాలపై ఆయన పెద్దగా స్పందించలేదు. రివ్యూలపై ఆంక్షలు తొలగిన తర్వాతే తన పూర్తి అభిప్రాయాలను వెల్లడించనున్నట్లు తెలిపారు. 'రామాయణ' తొలి భాగం ముగింపు ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేసేలా ఉంటుందని కూడా ఆ విమర్శకుడి స్పందన ద్వారా తెలుస్తోంది. సినిమా చివర్లో తెర నల్లగా మారినప్పుడు తాను ఆశ్చర్యంతో గట్టిగా అరిచానని ఆయన పేర్కొన్నారు. ఈ ముగింపు రెండో భాగంపై ఆసక్తిని మరింత పెంచేలా ఉంటుందని అంచనా వేస్తున్నారు. తన పూర్తి సమీక్షను ఆదివారం ప్రచురిస్తానని, అప్పటికి సమీక్షలపై ఉన్న ఆంక్షలు తొలగుతాయని ఆయన తెలిపారు. దర్శకుడు నితేశ్ తివారీ తెరకెక్కిస్తున్న రామాయణ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయిపల్లవి సీత పాత్రలో, యశ్ రావణుడి పాత్రలో నటిస్తున్నట్లు ప్రచారంలో ఉంది. సన్నీ డియోల్, రవి దూబే, అరుణ్ గోవిల్, లారా దత్తా, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, వివేక్ ఒబెరాయ్, అసుపమ్ ఖేర్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. నమిత్ మల్హోత్రా నిర్మాణ బాధ్యతలు చేపట్టగా, యశ్ కూడా నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు.



'రామాయణ' ఇంగ్లిష్ వెర్షన్‌లో 25 నిమిషాలు కట్

ప్రపంచ ప్రీమియర్‌లో ఆసక్తికర విషయం!

భారతీయ ఇతిహాసం ఆధారంగా తెరకెక్కుతున్న భారీ చిత్రం 'రామాయణ: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్' మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ సినిమా ప్రపంచ ప్రీమియర్ అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో ఘనంగా జరిగింది. అకాడమీ మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్‌లోని డేవిడ్ గెఫెన్ థియేటర్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రదర్శనకు భారీ సంఖ్యలో ప్రేక్షకులు హాజరయ్యారు. చిత్ర ప్రధాన బృందం కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంది. అయితే, ప్రదర్శించిన ఇంగ్లిష్ వెర్షన్ నిడివిపై ఇప్పుడు ఆసక్తికర చర్చ జరుగుతోంది. లాస్ ఏంజెల్స్‌లో ప్రదర్శించిన ఈ సినిమా ఇంగ్లిష్‌లోకి అనువదించిన త్రీడీ వెర్షన్ అని సమాచారం. ఈ వెర్షన్‌ను చూసిన పలువురు ప్రేక్షకులు, అసలు హిందీ వెర్షన్‌తో పోలిస్తే నిడివి తక్కువగా ఉందని పేర్కొన్నట్లు తెలుస్తోంది. హిందీ వెర్షన్ మూడు గంటలకు పైగా ఉంటుండగా, ఇంగ్లిష్ వెర్షన్‌లో సుమారు 25 నిమిషాల నిడివి తగ్గినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ మార్పునకు అసలు కారణం ఏమిటన్నది ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఇంగ్లిష్ వెర్షన్‌లో కొన్ని పాటలను తొలగించి ఉండవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పాటల నిడివి తగ్గించడం వల్లే సినిమా మొత్తం నిడివిలో వ్యత్యాసం వచ్చి ఉండవచ్చని కొందరు భావిస్తున్నారు. కానీ చిత్ర బృందం నుంచి దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. దర్శకుడు నితేశ్ తివారీ రూపొందిస్తున్న ఈ చిత్రాన్ని నమిత్ మల్హోత్రా, యశ్ నిర్మిస్తున్నారు. రణ్‌బీర్ కపూర్, యశ్, సాయిపల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. భారతీయ ఇతిహాసమైన రామాయణాన్ని ప్రపంచ ప్రేక్షకులకు పరిచయం చేసేలా భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్, హాన్స్ జిమ్మర్ సంగీతాన్ని అందిస్తున్నారు. భారతీయ సంగీత ప్రతిభతో పాటు అంతర్జాతీయ స్థాయి సంగీత దర్శకుడి భాగస్వామ్యం కూడా ఈ ప్రాజెక్టుపై అంచనాలను పెంచుతోంది. 'రామాయణ: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్' తొలి భాగాన్ని 2026 నవంబర్ 5న విడుదల చేయడానికి చిత్ర బృందం సిద్ధమవుతోంది. ప్రపంచ ప్రీమియర్ పూర్తవడంతో సినిమా గురించి మరిన్ని వివరాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా హిందీ, ఇంగ్లిష్ వెర్షన్ నిడివిలో తేడా ఎందుకు వచ్చిందనే అంశంపై చిత్ర బృందం స్పష్టత ఇస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

M/S ACHUKATLA PUBLICATIONS D.NO. 9/1542, M.R. ROAD, GOOTY RS, ANANTHAPUR, ANDHRA PRADESH - 515402.